



## 5వ రోజు 13 మంది అభ్యర్థులు ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ దాఖలు

నామినేషన్ దాఖలు చేసింద్రు ఎమ్మెల్సీ రిటర్నింగ్ అధికారి త్రిపాఠి


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 08, ఫిబ్రవరి 2025 16 పేజీలు





# బీసీ కమిషన్ నివేదిక.. సిద్ధం

2 లో..

- రెండు రోజుల్లో ప్రభుత్వానికి అందజేత
- ఇక ఖరారు కానున్న బీసీ రిజర్వేషన్లు
- ఫలించిన బీసీల కృషి
- కుల గణన, ఎస్సీ వర్గీకరణపై విస్తృత ప్రచారానికి కాంగ్రెస్ నిర్ణయం
- సూర్యాపేటలో రాహుల్ గాంధీ సభ నిర్వహణకు సన్నాహాలు

**ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట) :** కుల గణన సర్వే యుద్ధ ప్రాతిపదికపై పూర్తి గావించారు. రాష్ట్ర క్యాబినెట్ సర్వే నివేదికను ఆమోదించింది. శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు, సర్వే నివేదికపై చర్చించారు. ఎట్టకేలకు బీసీలకు ఇచ్చిన హామీ అమలు చేసేందుకు నిర్ణయించిన కాంగ్రెస్ విజయం సాధించింది. ఇచ్చిన మాట నిలుపుకొని బీసీలకు మరింత చేరువైంది. ఈ నేపథ్యంలోనే స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన తుది నివేదికపై కసరత్తును డెడికేటెడ్ బీసీ కమిషన్ పూర్తి చేసింది. రెండు రోజుల్లో కమిషన్ నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించనుంది. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వము స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను ఖరారు చేయ నుంది. రిజర్వేషన్లు ఖరారు చేయగానే ఎన్నికల నోటిఫికేషన్ విడు దల చేసేందుకు ప్రభుత్వము సిద్ధంగా ఉంది.

దాదాపు నివేదిక సిద్ధం కావడంతో వెంటనే ప్రభుత్వానికి సమర్పించి నోటిఫికేషన్ జారీ చేసే లోపు రిజర్వేషన్లను ప్రభుత్వము ప్రకటించేందుకు సన్నాహాలు చేస్తుంది. ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేసింది. ఏ క్షణాన నోటిఫికేషన్ వచ్చిన ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఎన్నికల కమిషన్ పలుసార్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇక రిజర్వేషన్లు ఒక్కటే ప్రకటించాల్సి ఉంది. కులగనన కారణంగా రిజర్వేషన్ల ప్రకటన లో జాప్యం జరిగింది.



2 లో..

# శరవేగంగా ఎన్నికల.. కసరత్తు

**భువనగిరి ,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లా అధికార యంత్రాంగం పోలింగ్ , నామినేషన్ కేంద్రాల గుర్తింపు ప్రక్రియ జిల్లాలో పూర్తి చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాల పరిధిలో గల 428 గ్రామపంచాయతీల్లో, 3712 వార్డు సభ్యులకు ఎన్నికల నిర్వహించేందుకు ఇప్పటికే జిల్లా పంచాయతీ అధికారులు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేశారు. ఇందుకు అవసరమైన ఎన్నికల నిర్వహణ సామాగ్రిని సిద్ధం చేస్తున్నారు .ఇప్పటికే బ్యాలెట్ పేపర్ల

# ఎమ్మెల్సీ ఎన్నికలు.. పారదర్శకంగా నిర్వహించాలి

**రిటర్నింగ్ అధికారి జై శ్రీనివాస్**

**నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త ఫిబ్రవరి 7**

వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలని నల్గొండ జిల్లా అదనపు కలెక్టర్ మరియు వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ










## సిద్ధమైన బీసీ కమిషన్ నివేదిక

**(మొదటి పేజీ తరువాయి..)**

బీసీ కమిషన్ నివేదిక సిద్ధమైన నేపథ్యంలో రిజర్వేషన్ల ఖరారు కానుంది. డెడికేటెడ్ కమిషన్ మూడు నెలలు పాటు బీసీ రిజర్వేషన్ల ఖరారుపై అన్ని రకాలుగా పరిశీలన చేసి నివేదికకు తుది మెరుగులు దిద్దింది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అందుకు అనుగుణంగా సూచనలు చేసేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వము 2024 నవంబర్ 4న డెడికేటెడ్ కమిషన్ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్కు ఛైర్మన్ గా విశ్రాంత ఐఏఎస్ అధికారి భూసాని వెంకటేశ్వర రావు, సభ్యుడిగా బీసీ గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి సైదులు ను ప్రభుత్వం నియమించింది. రాష్ట్ర ప్రణాళిక శాఖ సమగ్ర కుటుంబ సర్వే గణాంకాలను విడుదల చేసింది. ప్రణాళిక శాఖ సమాచారాన్ని డెడికేటెడ్ కమిషన్కు సమర్పించినట్లు మంత్రివర్గ ఉప సంఘం ఛైర్మన్ రాష్ట్ర మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై డెడికేటెడ్ కమిషన్ రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాల్లో పర్యటనలు చేసి విచారణలు చేపట్టింది. వినతులను స్వీకరించడంతోపాటు అభ్యంతరాలను సైతం పరిగణలోకి తీసుకుంది. వినతులను పూర్తిస్థాయిలో డెడికేటెడ్ కమిషన్ పరిశీలించి అన్ని అంశాల గణాంకాలు క్రోడీకరించి నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించేందుకు సిద్ధమైంది. 75 సంవత్సరాలుగా రాజ్యాధికారంలో వాటా ఇవ్వకుండా ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్ల అమలు చేయకుండా బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకుంటున్నారని బీసీ నాయకులు ఆరోపిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టిన ఐక్యతను చాటుకుని విజయాన్ని సాధించారు. గురువారం ఢిల్లీలోని తెలంగాణ భవన్లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పలు తీర్మానాలను ఆమోదించారు. స్థానిక సంస్థల్లో శాసనసభ పార్లమెంటు ఎన్నికల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని విద్యా ఉద్యోగ రంగాలలో 25 నుంచి రిజర్వేషన్లు 50 శాతానికి పెంచాలని సమావేశంలో డిమాండ్ చేశారు. 13 తీర్మానాలు సమావేశంలో ఆమోదించి ఐక్యంగా బీసీలు సమస్యల పరిష్కారానికి ముందుకు సాగాలని కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం కూడా బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించేందుకు డెడికేటెడ్ కమిషన్ను ఏర్పాటు చేసి కసరత్తు పూర్తి చేయించింది. పలువురు రాష్ట్ర మంత్రులు ప్రకటించినట్లు గా ముందుగా ఎంపీటీసీ జెడ్పిటిసి లకు ఎన్నికలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. పార్టీ పరంగా జరిగే ఎన్నికలకు ప్రాధాన్యత ఇచ్చి ఆ తర్వాత పార్టీ రహిత ఎన్నికలైనా గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం56 శాతం బీసీలు ఉన్నందున జనాభా ప్రకారం రిజర్వేషన్లు వర్తింపజేసేలా కాంగ్రెస్ ప్రభుత్వము నిర్ణయించింది. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకు బీసీలు సమాయత్తం అవుతున్నారు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో పలు అంశాలను ప్రచార ఆయుధాలుగా వాడుకోనుంది. సమగ్ర కుటుంబ సర్వే ఎస్సీ వర్గీకరణ అంశాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసి ప్రతిపక్షాలు చేసే విమర్శలను తిప్పికొట్టేందుకు కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించింది. ఈ రెండు అంశాలపై భారత రాష్ట్ర సమితి, బిజెపి పార్టీలు చేస్తున్న తప్పుడు ఆరోపణలను ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు చేపట్టిన చర్యలను తిప్పికొట్టేందుకు కాంగ్రెస్ నిర్ణయించింది. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ లతోపాటు కులగనన ఎస్సీ వర్గీకరణ అంశాలను విస్తృత ప్రచారానికి కంకణం కట్టుకుంది. అంతేకాకుండా సూర్యాపేటలో ఫిబ్రవరి 2వ వారంలో రాహుల్ గాంధీ తో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించింది. టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ హైదరాబాదులో వెల్లడించిన సంగతి తెలిసిందే. ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న రాహుల్ గాంధీ సభను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇప్పటినుంచే పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను రెండు దశల్లో నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుంది. మొదటి విడతలో ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలు రెండో విడతలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రతిపాదిస్తుంది. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను గమనిస్తున్న వివిధ పార్టీల శ్రేణులు స్థానిక ఎన్నికలకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. గ్రామాల్లో పొలిటికల్ హీట్ పెరిగింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 1782 గ్రామాలలో స్థానిక ఎన్నికల వాతావరణం వేడెక్కుతుంది. ఎంపిటిసి ఎన్నికల కమిషన్ కొనసాగుతున్నందున పూర్తి కాగానే ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయనున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎలాంటి పొరపాటుకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎమ్మెల్సీ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి జె. శ్రీనివాస్ కోరారు. శుక్రవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయావరణలోని ఉదయాదిత్య భవన్లో వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల విధులకు నియమించబడిన పిఒ,ఎపిఒ, సూక్ష్మ పరిశీలకుల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పలు సూచనలు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం జారీ చేసిన పిఒ హ్యాండ్ బుక్ ను బాగా చదవాలని చెప్పారు. పిఒ, ఏపీవో, మైక్రో అబ్జర్వర్లు వారికి కేటాయించిన విధుల ప్రకారం పోలింగ్ నిర్వహించాలన్నారు. పీవో పోలింగ్ కేంద్రంలో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను ప్రదర్శింపచేయడం, అభ్యర్థుల ఏజెంట్ల జాబితా పరిశీలన, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రకారం ఉదయం 8 నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం వంటి అన్ని అంశాల పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అంతేకాక బ్యాలెట్ బాక్సులు ముందే తనిఖీ చేసుకోవాలని , పోలింగ్ కు ముందే ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ లు తెరిచి చూపించాలని, అప్పుడే ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు వారికి తెలుస్తుందని అన్నారు. డిక్లరేషన్ అలాగే పోల్ ప్రారంభం వంటి వాటి పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రం పరిధిలో శాంతిభద్రతలు, అలాగే పోలింగ్ కేంద్రంలోకి అనుమతించబడే వారి వివరాలు అన్నింటి పట్ల పి ఒ ఏ పి ఒ లు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రాధాన్యత క్రమంలో ఓటర్లు ఓటు వేయవలసి ఉంటుందని, ఇందుకు ఎన్నికల కమిషన్ అంగీకరించిన వైలెట్ కలర్ స్కెచ్ పెన్ మాత్రమే వాడాలని ఈ విషయం ముందే ఓటర్లకు తెలియజేయాలని చెప్పారు.ఎన్నికలలో ఫారం 16 అత్యంత కీలకమని అన్నారు. బ్యాలెట్ పేపర్ కు సంబంధించి ఎలాంటి పొరపాట్లు లేకుండా తీసుకున్న బ్యాలెట్లు, ఓటింగ్ తర్వాత అప్పజెప్పే బ్యాలెట్ పేపర్ల విషయంలో తేడాలు లేకుండా చూసుకోవాలని, వినియోగించిన బ్యాలెట్లను సైతం సీరియల్ నంబర్ తో సహా వేసుకొని సమర్పించాలన్నారు. ఎన్నికలలో పిఒ డైరీ అత్యంత కీలకమని ఆయన తెలిపారు .అలాగే స్టాట్యూటరీ నాన్ స్టాట్యుటరీ కవర్లు వీటన్నిటి పట్ల అవగాహన కలిగి ఉండాలని, మరోసారి ఎన్నికలకు సంబంధించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు .ఎట్టి పరిస్థితులలో ఎన్నికల నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహించవద్దని పూర్తి జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉంటూ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాల్సిందిగా ఆయన కోరారు. ఆర్డిఒ నల్గొండ ఆర్డిఒ వై. అశోక్ రెడ్డి, ఎల్డిఎం శ్రామిక్,ఎన్నికల శిక్షకులు కొండ మల్లేపల్లి ఎంపీడీవో బాలరాజు రెడ్డి ఉన్నారు.

## శరవేగంతో ఎన్నికల కసరత్తు

**(మొదటి పేజీ తరువాయి..)**

ముద్రణతో పాటు పోలింగ్ కేంద్రాల నిర్వహణ సంబంధించిన సామాగ్రిని ఖరీదు చేశారు. ఇదిలా ఉండగా జిల్లా పరిధిలో పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లను పూర్తి చేయడంతో పాటు నామినేషన్లను స్వీకరించేందుకు క్లస్టర్ల వారిగా కేంద్రాల గుర్తింపు ప్రక్రియను పూర్తి చేశారు. జిల్లావ్యాప్తంగా సర్పంచ్ గా, వార్డు సభ్యులుగా నామినేషన్ దాఖలు చేసేందుకు 116 క్లస్టర్ కేంద్రాలను గుర్తించారు. అందులో అడ్డగూడూరు మండలంలో ఆరు ,ఆలేరు మండలంలో నాలుగు ,ఆత్మకూరు మండలంలో 8 ,పోచంపల్లి మండలంలో ఏడు, భువనగిరి మండలంలో 11, బిబినగర్ మండలంలో 10 ,బొమ్మలరామారం మండలంలో 10 ,చౌటుప్పల్ మండలం లోఐదు, గుండాల మండలంలో ఆరు, మోటకొండూరు మండలంలో 6 ,మోత్కూరు మండలంలో మూడు ,నారాయణపురం మండలంలో ఏడు, రాజాపేట మండలంలో ఆరు ,రామన్నపేట మండలంలో ఏడు, తుర్కపల్లి మండలంలో ఎనిమిది ,వలిగొండ మండలంలో ఏడు, యాదగిరిగుట్ట మండలంలో ఐదు నామినేషన్ స్వీకరణ కేంద్రాలను గుర్తించడం జరిగింది. యాదాద్రి జిల్లా పరిధి 17 మండలాలు ఉండడంతో రెండు దఫాలుగా ఎన్నికల నిర్వహించేందుకు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. తొలివిడత ఆలేరు ,తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని మండలాల్లో రెండోదఫా భువనగిరి, మునుగోడు, నకిరేకల్ నియోజకవర్గాల్లో నిర్వహించేందుకు అధికారులు కసరత్తు పూర్తి చేస్తున్నారు

## ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ లో భాగంగా 5వ రోజు 13 మంది అభ్యర్థులు 16 సెట్లు



**నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 7**

వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లలో భాగంగా శుక్రవారం 13 మంది అభ్యర్థులు 16 సెట్ల నామినేషన్లను దాఖలు చేసినట్లు నల్గొండ జిల్లా కలెక్టర్ మరియు వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి తెలిపారు. శుక్రవారం నామినేషన్లు వేసిన వారిలో భారతీయ జనతా పార్టీ నుండి పులి సరోత్తమ్ రెడ్డి ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారని తెలిపారు. తక్కిన 12 మంది అభ్యర్థులు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారని ఆమె పేర్కొన్నారు. వారిలో ఏలే చంద్రమోహన్, ఎస్. సుందర రాజ్, దామెర బాబురావు, పూల రవీందర్, తలకోల పురుషోత్తం రెడ్డి ,డాక్టర్ కొలిపాక వెంకటస్వామి, చాలిక చంద్రశేఖర్, కంటే సాయన్న, జంగిటి కైలాసం, గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డిలు ఒక్కో నామినేషన్ దాఖలు చేశారని తెలిపారు. పింగిలి శ్రీపాల్ 2 సెట్లు, అలుగుబెల్లి నర్సిరెడ్డి 3 సెట్ల నామినేషన్లను స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేశారని ఆమె వెల్లడించారు . నామినేషన్ల స్వీకరణ సందర్భంగా నల్గొండ జిల్లా అదనపు కలెక్టర్, వరంగల్ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి జె.శ్రీనివాస్,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ లు ఉన్నారు.

## దక్షిణాదిలో తొలిసారిగా బుద్ధ వనంలో పరణోత్సవం

### పాల్గొన్న 115 మంది అంతర్జాతీయ బౌద్ధ భిక్షువులు

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త , ఫిబ్రవరి , 7:**

సికింద్రాబాద్ కు చెందిన మహ బోధి బుద్ధ విహార మరియు అంతర్జాతీయ తి పిటక సంగాయన మండలి( లైఫ్ ఆఫ్ బుద్ధ దమ్మ ఫౌండేషన్ ఇంటర్నేషనల్), తెలంగాణ పర్యాటక శాఖ సహకారంతో నాగార్జునసాగర్ లోని బుద్ధవనంలో శుక్రవారం దక్షిణ భారతదేశపు తొలి అంతర్జాతీయ తి పిటక పరణోత్సవం ప్రారంభమైనదని మహ బోధి బుద్ధ విహార సీనియర్ బౌద్ధాచార్యుడు ఆనంద బంతే తెలిపారు. బుద్ధవనం ప్రవేశద్వారం వద్దకు చేరుకున్న వివిధ దేశాల బౌద్ధ భిక్షువులను తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. తెలంగాణ సంప్రదాయ ఒగ్గు కళాకారుల నృత్యాలతో, డప్పుల వాయిద్యాలతో బుద్ధుని బొమ్మ లతో అలంకరించిన పల్లకితో అశోక ధర్మచక్రం నుండి సాగిన ధర్మ యాత్రలో మన దేశం నుండి 27 మంది, దక్షిణాసియా దేశాలైన శ్రీలంక ,కంబోడియా ,వియత్నాం, థాయిలాండ్ ల నుండి 88



మంది బౌద్ధ భిక్షువులు పాల్గొని స్థూప వనములో నిర్మించిన బౌద్ధ స్మారక స్థూపాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహ స్థూపం లోపల ఆనంద బంతే ఆధ్వర్యంలో తిపిటక పరణోత్సవ ప్రారంభ సమావేశంలో బుద్ధవనం రూపశిల్పి చెన్నూరు ఆంజనేయ రెడ్డి బౌద్ధ భిక్షువులకు ఆహ్వానం పలికి బుద్ధ వన నిర్మాణ నేపథ్యాన్ని, విశిష్టతలను తెలియజేశారు. ఇటువంటి కార్యక్రమాలని గత 20 ఏళ్లుగా ప్రోత్సహిస్తున్న అంతర్జాతీయ తిపిటక పఠన మండలి వ్యవస్థాపకులు వాంగ్ మే డీక్సీ ఈ సందర్భంగా హాజరైన బౌద్ధ భిక్షువులకు బుద్ధ వందనాల తో శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో బుద్ధుని ధర్మ చక్ర ప్రవర్తన సూత్రాన్ని, బుద్ధ వచనాలను వివిధ దేశాల బౌద్ధ భిక్షువులు గానం చేశారు. మధ్యాహ్నం జరిగిన రెండో సమావేశంలో హాజరైన వారిలో సీనియర్ బౌద్ధ భిక్షువులైన ఇట్టకా మహాథర కు గౌరవ వందనాన్ని సమర్పించే కార్యక్రమాన్ని ఆనంద బంతే నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ ను మహాబోధి బుద్ధ విహార అధ్యక్షులు కశ్యప బంతే బుద్ధ ప్రతిమను బహుకరించి సత్కరించారు. బుద్ధవనం ఓ ఎస్ డి సుధన్ రెడ్డి పర్యటక శాఖ కార్యదర్శి కి బుద్ధవనం జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ మాట్లాడుతూ బుద్ధ వనంలో ఇటువంటి గొప్ప కార్యక్రమం జరగడం సంతోషకరమైన విషయమని ఇటువంటి కార్యక్రమాల కు తెలంగాణ పర్యటక శాఖ తగు సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. అనంతరం వాంగ్ మే డీక్సీ కి బుద్ధవనం జ్ఞాపికను బహుకరించి సత్కరించారు . ఈ కార్యక్రమంలో మహాబోధి బుద్ధ విహార భిక్షువులు బుద్ధ పాల, సంఘ పాల, థాయిలాండ్ కు చెందిన ప్రసుబన్ ఖసియాంగు, ప్రపలద అమూల్ పొల్సన్, కంబోడియాకు చెందిన ధర్మసిరి, వియత్నాంకు చెందిన హూ య న్ మిన్ దాన్, లావోసుకు చెందిన ఎనాయ్ ఫౌలాప్సి భిక్షువులు, బ్రెజిల్కు చెందిన ఉపాసక నెల్సన్ చమ్మ ఫి లో, బుద్ధ వనం అధికారులు సుధన్ రెడ్డి, ఈమని శివనాగిరెడ్డి, శాసన, రవిచంద్ర, శ్యాంసుందర్రావు వీరితోపాటు బౌద్ధాభిమానులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షుని కలిసిన మండల బిజెపి నాయకులు

పెద్దవూర ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు గా రెండవ సారి నియమితులైన డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డిని జిల్లా పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సీనియర్ నాయకులు కంభంపాటి కృష్ణ గారు, నాగార్జున సాగర్ నియోజకవర్గ బిజెపి సీనియర్ నాయకులు పాల్తి శంకర్ నాయక్ గారు, మండల ప్రధాన కార్యదర్శి చిట్టి మల్ల సరేష్ గారు, పెద్దవూర మండల జనరల్ సెక్రెటరీ పల్లబోయిన ఆంజనేయులు, మండల నాయకులు జూలకంటి మట్టరెడ్డి, కుంటిగొర్ల రాజశేఖర్ రమావత్ శ్రీరాములు నాయక్ తదితరులు పాల్గొన్నార

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ కోటిరెడ్డి


పెద్దవూర ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



పెద్దవూర మండలం కోమటికుంట తండాకు చెందిన తాజా మాజీ సర్పంచ్ బానావత్ శంకర్ నాయక్ కుమారుల దోతుల శుభకార్యానికి ఎమ్మెల్సీ కోటిరెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఎమ్మెల్సీ తో పాటు. పెద్దవూర మండల మాజీ ఎంపీపీ గౌరవ సలహాదారులు సుందర్ రెడ్డి , అల్లి పెద్దిరాజు యాదవ్ పెద్దవూర తాజా మాజీ సర్పంచ్ లు నడ్డి లింగయ్య యాదవ్ , సంజీవరెడ్డి ఎస్టి సెల్ జిల్లా నాయకులు రమావత్ రవి నాయక్, హరియా నాయక్, రవి నాయక్, మంక్త నాయక్, పాండు నాయక్ ,రమేష్ నాయక్, శోభన్, దోబియా, ముని, ముని, బికోజి మరియు తదితరులు పాల్గొన్నారు.

## అమీర్ అలీ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 7:



అనుముల మండలం మదారి గూడెం గ్రామానికి చెందిన హౌస్ పెయింటర్ అమీర్ అలీ ఫౌండేషన్ ఏర్పాటు చేసి చేస్తున్న సేవలు అభినందనియమని ఉపాధ్యాయులు షరీఫ్ అన్నారు. శుక్రవారం గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న నిస్సహాయులు,వృద్ధులకుఫౌండేషన్ సభ్యులు మిత్రులు, శ్రేయోభిలాషుల సహకారంతో బియ్యం, నిత్యవసర సరుకులు, కూరగాయలను అందజేశారు.సందర్భంగా మాట్లాడుతూ నిస్సహా యకులకు, నిరస్రాయులైన వృద్ధులకు సహాయం చేస్తూ నేటి యువతకి మార్గదర్శకంగా ఉండడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో కుటుంబా నికి తన వంతుగా సాయం చేస్తానని హామీ ఇచ్చారు. కార్య క్రమంలో ఏడుకొండలు, గౌస్ బాబా, కృష్ణ, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

చింతపల్లి,7ఫ్రిబ్రవరి,ప్రభాతవార్త:

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా 45వ మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ దేవరకొండ నియోజకవర్గ




అధ్యక్ష,కార్యదర్శులు రామావత్ లక్ష్మణ్,బుడిగ వెంకటేష్ అన్నారు.చింతపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో శుక్రవారం మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 17,18 తేదీల్లో నల్లగొండలో జరిగే 45వ మహాసభలను విజయవంతం చేయాలని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల పరిస్థితి అయోమయంగా ఉందని,రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడంలేదన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి విద్యార్థు లు అనేక విద్యారంగ సమస్యలతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నా కూడా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పట్టించుకోవడంలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తెలంగాణ రాష్ట్రంలో సంవత్సరంన్నర అవుతున్నా కూడా ఇప్పటివరకు రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని కేటాయించ లేదన్నారు.విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. అధికార యంత్రాంగం కూడా విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా ఉన్నారని, విద్యార్థులు గత 3 సంవత్సరాలనుండి స్కాలర్‌షిప్‌లు,ఫీజ్ రీయంబర్స్ మెంట్ రాక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఈ మహాసభల్లో మేధావులతో, విద్యార్థులతో చర్చించి రాష్ట్రంలో విద్యారంగ సమస్యలపై సాను కూలంగా చర్చలు జరిపి భవిష్యత్తు కార్యక్రమాలకు సిద్ధం అవుతామన్నారు. ఈ మహాసభలకు విద్యార్థులు,మేధావులు,యువత భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, మనోజ్, గురు,శ్రీకాంత్,కవిత, శారద,స్వాతి,మౌనిక,త్రిష ,తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీల అమలులో ప్రభుత్వం విఫలం

బిజెపి పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకూరి నరసింహ



**దేవరకొండ, ఫిబ్రవరి 07, ప్రభాత వార్త:** ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకూరి నరసింహ ఆరోపించారు. శుక్రవారం పట్టణంలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలతో పాటు, 420 హామీలను ఇచ్చి విస్మరించిందన్నారు. రైతుల సమస్యలను గాలికి వదిలేసి రైతులకు మరింత భారంగా మారిందన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలపై, ప్రజల సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని లేని పక్షంలో సమస్యలు పరిష్కరించేంతవరకు ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొస్తామని హెచ్చరించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తల సమిష్టి నిర్ణయంతో స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాలలో పోటీ చేసి మంచి ఫలితాలు సాధిస్తామని పేర్కొన్నారు. జిల్లాలో పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలలో బిజెపికి ఓట్ల శాతం పెరిగిందన్నారు. తిరిగి మళ్లీ నాగం వర్షిత్ రెడ్డి 2వ సారి జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైనందుకు సంతోషం వ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో జల్దా భాస్కర్, రెడ్డి శంకర్, చండీశ్వర్, గంజి హరి, అర్థం రమేష్ అన్నారు.

## భార్య ఆచూకీ కోసం పోలీసులకు భర్త ఫిర్యాదు

చౌటుప్పల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం పీపల్‌పహాడ్‌కు చెందిన బోదాసు హారిత(32) ఈ నెల 6వ తేదీ నుంచి ఇంట్లో నుంచి వెళ్లిపోయిందని, ఇప్పటి వరకు ఆకూచీ లభించలేదని ఆమె భర్త బోదాసు రాము శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. గురువారం ఉదయం పిల్లలను బడికి పంపించిన తర్వాత ఇంట్లో నుంచి వెళ్లిపోయిందని, రాము పనికి వెళ్లి సాయంత్రం వచ్చే సరికి ఇంట్లో లేకపోవడంతో ఇరుగుపొగురు వారి ఇండ్లల్లో చుట్టాల ఇండ్లల్లో వెతికినా ఆచూకీ లభించలేదని తెలిపారు. ఈ మేరకు ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్ కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నారని తెలిపారు.




## సాగర్ కాల్వలో మహిళా మృతదేహం లభ్యం

నడిగూడెం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:

నడిగూడెం మండలం చాకిరాల గ్రామం వద్ద గల నాగార్జునసాగర్ ఎడమ కాలువలో బ్రిడ్జి వద్ద మహిళా మృతదేహం లభ్యమైనది. లభ్యమైన మృతదేహం నడిగూడెం మండల కేంద్రానికి చెందిన నారాయణమ్మ(77) గా స్థానికులు గుర్తించారు. సూర్యాపేటలోని జమ్మిగడ్డ ప్రాంతంలో నివాసం ఉంటున్నారు.గత నాలుగు రోజుల క్రితం ఇంట్లో నుండి ఎవరికి చెప్పకుండా వెళ్లి పోయింది. సమాచారం తెలుసుకున్న కుమారుడు పాపిరెడ్డి సూర్యాపేట పట్టణ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.శుక్రవారం చాకిరాల బ్రిడ్జి వద్ద లభ్యమైన మృతదేహాన్ని మృతురాలి కుమారుడికి అప్పగించారు.పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై జి అజయ్ కుమార్ తెలిపారు. సూర్యాపేట పోలీసులు కేసు నమోదు చేసుకొనివిచారణ చేస్తున్నారు.

## పట్టపగలే చోరీ

కోదాడ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:

పట్టపగలే ఓ ఇంట్లో చోరీ జరిగి ఆరు తులాల బంగారం, 50వేల నగదు చోరీకి గురి అయిన సంఘటన మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ లో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బాలాజీ నగర్ కు చెందిన గుజ్జర్లపూడి శ్రీనివాసరావు, కృష్ణవేణి దంపతులలో కృష్ణవేణి సరుకులు కొనేందుకు కోదాడ పట్టణానికి వెళ్లగా, శ్రీనివాసరావు వ్యవసాయ పని నిమిత్తం పొలం దగ్గరికి వెళ్లడంతో గుర్తుతెలియని దుండగులు తాళం పగలగొట్టి ఇంట్లో ఉన్న నాలుగు ఉంగరాలు, గాజులు రెండు సుమారు ఆరు తులాల బంగారం, 50వేల రూపాయల నగదు దొంగలించినట్లు గుర్తించినట్లు తెలిపారు బాధితులు పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## ఘనంగా గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం

ప్రత్యేక పూజలు నిర్వహించిన సూర్య హస్పటల్ ఎండి డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి



**పెద్ద అడిశర్లపల్లి, 07 ఫిబ్రవరి,ప్రభాతవార్త:** పీఏపల్లి మండలంలోని మునాతండ గ్రామపంచాయతీలో రంగనాథ స్వామి 13వ వార్షికోత్సవం వేడుకలను భక్తులు ప్రజలు ఘనంగా నిర్వహించారు, శుక్రవారం నాడు ఆలయం కమిటీ నిర్వాహకులు నల్లగొండ సూర్య హాస్పిటల్ ఎండి పాల్వాయి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు వారికి శాలువాలతో ఘనంగా సత్కరించారు, గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు, గ్రామంలో ఉన్నటువంటి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కళ్యాణాన్ని వీక్షించి తీర్థ ప్రసాదాలను తీసుకున్నారు, ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ పరశురాం బావోజి, దేవస్థాన అధ్యక్షులు లచ్చి రామ్ బావోజి, పీఏ పల్లి మాజీ సర్పంచ్ గోర్ల సైదమ్మ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోల్లిగొర్ల కోటేష్ యాదవ్, బోల్లిగొర్ల కొండల్ యాదవ్, అలుగుబెల్లి శ్రీనివాస్ రెడ్డి, సల్ల అన్వేష్ యాదవ్, పిల్లి కృష్ణయ్య యాదవ్, పిల్లి చిన్న ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

### పుస్తకం పోయింది

నా పేరు మాల్ రెడ్డి భానుచందర్ రెడ్డి s/o వెంగల్ రెడ్డి గ్రామం. శ్రీనాథపురం మండలం. అనుముల జిల్లా. నల్గొండ నా యొక్క టైటిల్ డిడ్ (old) No950472 గల పుస్తకం హాలియా లో ఎక్కడో పడిపోయింది కావున దయచేసి ఎవరికైనా దొరికిన చో ఈ క్రింది వివరాలకు తెలియగలరు అని మనవి మాల్ రెడ్డి భానుచందర్ రెడ్డి. Cell. 9010508787

# పోటీ పరీక్షల్లో విజయం సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలి

**కోదాడ, ఫిబ్రవరి 7 ,ప్రభాతవార్త:**

విద్యార్థులు పోటీ పరీక్షలో విజయం సాధించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని రేస్ ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ చైర్మన్ బాణాల వసంత వెంకట రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు విద్యార్థులకు సూచించారు. ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కోదాడ నియోజకవర్గస్థాయి పదవ తరగతి విద్యార్థుల టాలెంట్ టెస్ట్ కు సంబంధించిన విజేతలకు శుక్రవారం పట్టణంలోని రేస్ ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ లో బహుమతులు అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడం ద్వారా సమాజానికి ఉపయోగ పడాలని ప్రజల్లో ఉన్నటువంటి మూఢనమ్మకాలపై వారిని చైతన్యవంతం చేయాలని అన్నారు విద్యార్థులకు భవిష్యత్తులో పోటీపరీక్షలపై ఆసక్తి కలిగేలా టాలెంట్ టెస్ట్ నిర్వహించిన ఏఐఎస్ఎఫ్, ఏ ఐ వై ఎఫ్ సంఘాల నాయకులను వారు అభినందించారు. అనంతరం నిర్వాహకులు ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తమ్మనబోయిన నరేష్ లు విజేతలను ప్రకటించారు. మొదటి



బహుమతి సిహెచ్ యామిని ద్వితీయ బహుమతి రాహుల్ చౌదరి తృతీయ బహుమతి వి హర్షవర్ధిని చతుర్ధ బహుమతి బి సందీప్ రెడ్డి పంచమ బహుమతి ఎం గౌతమ్ చరణ్ లకు బహుమతులు అందజేసి వారిని అభినందించారు ఈ కార్యక్రమంలో బహుమతుల దాతలు పింగ్రాతి హనుమంతరావు సిరాపరపు శ్రీనివాసరావు అంబాల వెంకటి త్రివేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సిరికొండ శ్రీనివాస్ పదిరె మహేష్ మండవ మధు రమేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అధ్యాపకుల ముందస్తు ప్రచారం

**నడిగూడెం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:**



ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు వచ్చే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల నమోదు కోసం ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల వివరాలు సేకరిస్తూ కళాశాలలో ఉన్న వివరాలను పొందుపరిచిన కరపత్రాలతో నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డి విజయ నాయక్ ఆధ్వర్యంలో అధ్యాపకులు ముందస్తు ప్రచారం నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ముందస్తు ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డి విజయ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని పేద విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత సౌకర్యాలను ప్రభుత్వ కళాశాలలో చేరి వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు కృషి చేయాలి అన్నారు కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ జానీ పాషా మహేష్, వీరన్న, శ్రీనివాసరావు వెంకటేశ్వరరావు, రజిత, మదర్, సుజాత, ధనుంజయ్ హేమ, నాగరాణి ,రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వం చాటుకున్న సామాజిక కార్యకర్త

**నడిగూడెం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త,:**

మండలంలోని కరివిరాల గ్రామానికి చెందిన షేక్ సిద్దయ్య అనే వృద్ధుడు ఆధార్ కార్డు లో వయస్సు తప్పిదం వల్ల పించను రావడం లేదు, ఉండటానికి ఇల్లు లేదు,ఆరోగ్యం సహకరించక అతని కుటుంబం కూలీకి వెళ్లే పరిస్థితి లో కూడా లేరు, ఒక పూట తిని మరో పూట పస్తులు ఉంటున్నారు, ఈ విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త గార్లపాటి మహేష్ రెడ్డి, గత మూడు సంవత్సరాలుగా ప్రతి నెల 2000 రుపాయలు ఇస్తున్నాడు, ఇప్పటి వరకు 72000,రూ ఇచ్చాడు, కొన్ని రోజుల క్రితం సిద్దయ్య కన్ను కనపడకుండ బాధపడుతుంటే సూర్యాపేట లో కన్ను



ఆపరేషన్ చేయించారు, వారికి పింఛన్ వచ్చే వరకు ప్రతి నెల 2000 రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చారు. కుటుంబాన్ని అన్ని విధాలుగా అందుకుంట అని హామీ ఇచ్చారు, దీంతో గ్రామంలో పలువురు అభినందించారు.

# వైభవంగా విజయ గణపతి దేవాలయం వార్షికోత్సవం

**కోదాడ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:**



పట్టణంలోని విజయ గణపతి దేవాలయం 20వ వార్షికోత్సవం ఆలయ అభివృద్ధి కమిటీ వారి ఆధ్వర్యంలో శుక్రవారం భక్తజన సమూహంతో కనుల పండువగ నిర్వహించారు. వేద పండితులు శుక్రవారం తెల్లవారుజామునుండే స్వామివారికి పంచామృత అభిషేకాలు జరిపి తిరొక్క పూలతో అలంకరించారు. ఈ సందర్భంగా పట్టణ నలుమూలల నుండి తరలి వచ్చిన భక్తులు సిద్ధి బుద్ధి సమేత విజయ గణపతి కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానాన్ని కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి కృష్ణయ్య, చలపతి శివ, ఓరుగంటి బ్రహ్మం, చలపాటి రామారావు, వంగవీటి లక్ష్మణ్ రావు, గోపారపు ఉపేందర్, మేకల నరేష్, తుంగతుర్తి శేషగిరిరావు, ఓరుగంటి నవీన్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# సమర్ధవంతంగా పథకాల అమలు

**నడిగూడెం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. రైతు భరోసా అమల్లో భాగంగా రెండు రోజులుగా రైతుల ఖాతాల్లో నగదు జమ అవుతుందన్నారు. రేషన్ కార్డులు పంపిణీ, పైలెట్ గ్రామాల్లో ఇందిరమ్మ గృహాలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలు కొనసాగుతుందన్నారు. అర్హులందరికీ పథకాలు వర్తించేలా ప్రభుత్వము చర్యలు తీసుకుంటుందన్నారు. ఇప్పటికే అర్హుల జాబితాలను ప్రకటించింది అన్నారు. ఎస్సీ వర్గీకరణ ఆమోదం చేయడం పట్ల హర్షం ప్రకటిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వము ఎస్సీలకు ఇచ్చిన మాట నిలుపుకుందన్నారు. రాజకీయాలలో రిజర్వేషన్లు కూడా అమలయ్యేలా చూడాలన్నారు. ప్రభుత్వము ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కటొక్కటిగా అమలు చేస్తుందన్నారు.

# నేడు నవోదయ ప్రవేశ పరీక్ష

**కోదాడ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:**

నవోదయ విద్యాలయల్లో 9, 11 తరగతుల మిగులు సీట్ల ఖాళీల భర్తీకై ప్రవేశ పరీక్షను శనివారం పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, రీళీళీతీలీ జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, సెయింట్ జోసెఫ్ సీసీ రెడ్డి పాఠశాలల్లో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి సలీం షరీఫ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒకటిన్నర వరకు నిర్వహించబడునని విద్యార్థులు 10 గంటలకే పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని సూచించారు. జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో 240, రీళీళీతీలీ జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 240, సెయింట్ జోసెఫ్ సీసీ రెడ్డిలో 274 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు.




# నీటి సమస్య తలెత్తకుండా చర్యలు

**నడిగూడెం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:**



వేసవి కాలంలో గ్రామాల్లో ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కోదాడ సబ్ డివిజన్ డిఈఈ దేవ బిక్షం,గ్రిడ్ డిఈ అభినయ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని వేణుగోపాలపురం, చెన్న కేశవపురం, కరివిరాల, వెంకట్రామపురం, కాగిత రామ చంద్రపురం గ్రామాలలోమిషన్ భగీరథ ట్యాంక్ లను,మంచినీటి బోర్లను పరిశీ లించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ విజయలక్ష్మి,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఇర్ఫాన్,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శిలు విజయలక్ష్మి,అన్వర్, అనిల్,మిషన్ భగీరథ సిబ్బంది వెంకన్న, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు ప్రారంభం కానున్న హరే రామ నామ సంకీర్తన

**మునగాల ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో స్థానిక రామలింగేశ్వర ఆలయంలో 65 వార్షికోత్సవం పురస్కరించుకొని నేడు హరే రామ సంకీర్తన కార్యక్రమం కానున్నట్లు దేవస్థానం అధ్యక్షుడు తూముల వీరస్వామి కార్యదర్శి గంధం అంజయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 72 గంటల పాటు ధారావాహికంగా అఖండ హరే రామ నామ సంకీర్తన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. భక్తులు ఈ పూజా కార్యక్రమంలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు.

# మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రచార కాలమానిలు ఆవిష్కరణ

**చిట్యాల, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త :**



డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో రూపొందించిన మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రచార కాలమానిలను చిట్యాల పట్టణ కేంద్రంలో శుక్రవారం డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వడ్డగాని మహేష్ ఆసంఘం ప్రతినిధులతో కలిసి ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు డీవైఎఫ్ఐ కృషి చేస్తుందన్నారు. పోలీస్ శాఖ సహకారంతో యువత, విద్యార్థులకు అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు అవిశెట్టి కిరణ్, కార్యదర్శి జిట్ట సురేష్, జిట్ట దినేష్, వెంకన్న, సాయి, గోపి, భరత్, వెంకటేష్, నాగరాజు, నవీన్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా మాత రామా బాయి అంబేద్కర్ జయంతి

**మల్యాల, ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సతీమణి మాత రమాబాయి భీమ్రావు అంబేద్కర్ 127 వ జయంతి సందర్భంగా శుక్రవారం మల్యాల బ్లాక్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం ముందు రమాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు మల్యాల ఈశ్వర్, ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షుడు నల్వాల సంజీవ్, మునుగూరి శంకర్, దొనకొండ అనిల్, ఎడిపల్లి రాజన్న ,పో దేటి గంగారం, తిరుపతి ,గంగాధర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలి

బీబీనగర్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:

మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించే ఉత్సవాలను విజయవంతం చేయాలని శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ కవాడపు శివారెడ్డి కోరారు. మండలంలోని మహాదేవపురం గ్రామంలో గల అక్కన్న మాదన్నలచే నిర్మించిన రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి, ఉమామహేశ్వర ఆలయాల్లో ప్రతి సంవత్సరం శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే ఉత్సవాల గోడ పత్రికలను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26, 27 28 తేదీల్లో నిర్వహించే బ్రహ్మోత్సవాల సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. 26న ఉమామహేశ్వర కళ్యాణ మహోత్సవం, 27న రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవం, 28న వేణుగోపాలస్వామి విమాన రథోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఈవో రుద్ర



వెంకటేశం, మాజీ సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల శ్రీనివాసులు, ఆలయ కమిటీ సభ్యులు దండెం రవీందర్, గాండ్ల నాగేష్, టీజీ జస్వంత్ సింగ్, మునిగళ్ళ కొండల్, యస్. శ్రీమన్నారాయణ చార్యులు, ఆలయం అర్చకులు, సిబ్బంది జైశ్రీరాం, ఎ. భాస్కర్ రెడ్డి, నాయకులు వెంగళ ప్రతాపరెడ్డి, మునిగళ్ళ కృష్ణ, మాజీ వార్డు సభ్యులు లు వెంగళ భాస్కర్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దండెం వెంకటేష్, పద్మా రెడ్డి, కరుణాకర్ రెడ్డి, సంజీవ పాల్గొన్నారు.

# పుట్టిన ఊరు ఋణం తీర్చుకోవాలి

బొమ్మలరామరం ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :

మండలంలోని తిమ్మాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూగల రఘునందన్ రెడ్డి జన్మదినం సందర్భంగా నూతన స్టేజి సుమారు మూడు లక్షల రూపాయల సొంత నిధులతో నిర్మించి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని నిరుపేదల ప్రజలకు బట్టలు పంపిణీ చేశారు. విద్యార్థులకు నోట్ బుక్స్ ప్యాడ్స్, పెన్నులు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముగాలా రఘునందన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సామాజిక సేవ అవలంబించుకోవాలని వారి తండ్రి ప్రతాప్ రెడ్డి చేసిన సేవలను చిన్నతనం నుండే చూస్తూ అవలంబించుకున్నానని అన్నారు. ప్రతి ఒక్కరు తమ పుట్టిన ఊరుకు చదువుకున్న పాఠశాలకు ఏదో ఒక విధంగా సేవ చేసే గుణం అవలంబించుకోవాలని అన్నారు. తన 60వ



జన్మదిన వేడుకలను తను చిన్నతనంలో చదువుకున్న పాఠశాలలో పిల్లలతో జరుపుకోవడం సంతోషకరంగా ఉందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఎంఈఓ రోజా రాణి, గ్రామస్తులు నాశమైన వెంకటేష్, దండు యాదగిరి, తునికి మహేష్,కాశమైన కనకరాజు, శ్రీశైలం, పాశం ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డి మరోసారి గెలిపించండి

ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:

ఉపాధ్యాయ, అధ్యాపక,విద్యారంగం సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా తనను గెలిపించాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డి కోరారు. మండలంలో టీఎస్ యుటిఎఫ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య మాట్లాడుతూ యుటిఎఫ్ అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డి నామినేషన్ దాఖలు వేశారని తెలిపారు. ప్రస్తుత యం.ఎల్.సి నర్సి రెడ్డి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం విద్యా పరిరక్షణ కోసం కృషి చేయడం జరిగిందని రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయుల ను కోరారు. విద్యా రంగములో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని,సి. పి.ఎస్ విధానం రద్దు చేయాలని, పెండింగ్ డి.ఎ.లను విడుదల చేయాలని,గురుకుల,మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలన్నారు.ఉచిత ఆరోగ్య కార్డులు ఇవ్వాలని,కెజిబివి ఉపాధ్యాయులకు సమ్మె కాలం వేతనం ఇవ్వాలన్నారు.కనీస స్కేల్ ను అమలు చేయాలనీ,వారి సర్వీస్ ను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో టాప్రా జిల్లా ఉపధ్యక్షులు డాక్టర్ లింగ అరుణమ్మ ,పూర్వ కోశాధికారి ఈటికలా మల్లేశం,కె.జి.బి.వి. కన్వీనర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రైతులంతా అధిక సంఖ్యలో పశువులను పెంచాలి

మేళ్లచెరువు ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



మండలంలోని వెంకటరామాపురం గ్రామంలో శుక్రవారం మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత పశువైద్య శిబిరం ప్రారంభ సభలో జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులంతా అధిక సంఖ్యలో పశువులను పెంచాలని, పశుసంపద పెరగడం వల్ల వ్యవసాయం అభివృద్ధి చెందుతుందని, పాడిగేదెలను అధిక సంఖ్యలో పెంచడంవల్ల ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని అన్నారు. గ్రామంలో గల పశువులకు, గొర్రెలకు,మేకలకు ఉచిత వైద్యంను, ఉచిత మందులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ ఉత్తమ్‌సింగ్,జనరల్ మేనేజర్ డాక్టర్ నాగేశ్వరరావు,అప్పలరాజు,శ్రీ నివాస్,డాక్టర్ శ్రీనివాసరె డ్డి,శైలజ,వధునాయక్,ఆకాశపు పవన్‌కుమార్,బేత కల్పన వీరనాగిరెడ్డితోపాటు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# శ్రీదుర్గా సన్నిధిన ఘనంగా సహస్రనామ కుంకుమార్చనలు

మేళ్లచెరువు ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో శుక్రవారం సందర్భంగా సహస్రనామ కుంకుమార్చనలు, అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు,విశేషఅర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ,యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా పూల రవీందర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి

## - ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు ఎం.పర్వతరెడ్డి

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

ఫిబ్రవరి 27న జరగనున్న ఖమ్మం,వరంగల్,నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్‌టియు బలపరిచిన జాక్టో అభ్యర్థి పూల రవీందర్‌ను మొదటి ప్రాధాన్యతఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు ఎం.పర్వతరెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ ఎస్‌టియు టీచర్స్ యూనియన్ భవన్‌లో గురువా రం జరిగిన యూనియన్ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న టీచర్‌ల సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని అన్నారు. .. న కార్యదర్శులు ఒరుగంటి నాగేశ ్వరరావు,బంధం వెంకటేశ్వర్లు,నాయకులు అత్తి వెంకటేశ్వర్లు,షేక్ మాబాషా,కోటగిరి శివయ్య, కెవి.సత్యనారా యణ,ఆర్.శ్రీ నివాసరా వు,బూర వెంకటేశ్వర్లు,కెవిఎన్.మూర్తి,సాముల వెం కటరెడ్డి,శ్రీనివాస్‌కుమార్,గోవిందయ్య,పి.నాగేశ్వరరావు,సాముల వెంకట రెడ్డి,కళింగరెడ్డి,జయరాం,శ్యాంసన్,అంజ య్య,కర్నె వెంకటేశ్వ రరావు,నందిపాటి సైదులు,పెండెం రాంబాబు,సోమశేఖర్,చీకూరి నర్సింహారావు తదితరులు




# ఎమ్మార్పీఎస్ నాయకులకు డప్పులు బహుమతిగా ఇచ్చిన కంభంపాటి

రామన్నపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



మందకృష్ణ మాదిగ ల క్ష డప్పులు వెయ్యిల గొంతులు నినాదంతో హైదరాబాదులో నిర్వహించే బహిరంగ సభకు మద్దతు తెలుపుతూ తరలి వెళ్లే పల్లివాడ గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులకు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం10 డప్పులను బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలోనీ మండలంలోనీ ఎమ్మార్పీఎస్ నాయకులకు తన వంతు సహకారం ఎప్పుడైనా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్లెం స్వామి మల్లేష్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 10న ఇంద్రపార్క్ దగ్గర నిర్వహిస్తున్న మహాధర్నాను జయప్రదం చేయండి

ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:

కేంద్ర బడ్జెట్లో జాతీయ గ్రామీణ ఉపాధి చట్టానికి రెండు లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలని, అన్ని వర్గాల అభివృద్ధికి సరైన నిధులు కేటాయించాలని ఈ నెల 10న హైదరాబాదులోని ఇంద్ర పార్క్ వద్ద నిర్వహిస్తున్న మహాధర్నాలో వ్యవసాయ కూలీలు,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులు,కార్మికులు కర్షకులు,వృత్తిదారులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు తుమ్మలగూడెం యాదయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం ఆత్మకూరు(ఎం) మండల పరిధిలోని కూరెళ్ళ గ్రామంలో వ్యవసాయ కూలీల స్థితిగతులను అధ్యయనం చేస్తూ, సంఘం సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి నేటి వరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గిస్తు పథకాన్ని ఎత్తివేయాలని కుట్రను చేస్తుందని విమర్శించారు.మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్లో 2 లక్షల కోట్లు రూపాయలు కేటాయించవలసిన గ్రామీణ ఉపాధి చట్టానికి కేవలం 86 వేల కోట్ల రూపాయలు కేటాయించడం చాలా దారణమన్నారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీకి, సామాజిక అభివృద్ధికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ను పరిశీలిస్తే సంపన్నుల కోసమే అన్నట్టుగా ఉంది తప్ప పేదలకు ఒరగపెట్టింది ఏమీ లేదని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు,వ్యవసాయ కార్మికులు,అసంఘటిత కార్మికులకు,దళితులకు, గిరిజనులకు,మైనార్టీలకు, ఓబీసీలకు,మహిళలకు తగిన నిధులు కేటాయిస్తే వారు అభివృద్ధి చెందితేనే ఈ దేశం ముందుకు పోతుందని దానిని బిజెపి విస్మరించి బడా పెట్టుబడి దారులకు,కార్పొరేట్ శక్తులకు నిధులు కేటాయిస్తూ ఊడిగం చేస్తుందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై అన్ని వర్గాల ప్రజలు తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాలకు సంబంధించిన ప్రజలు బిజెపి ప్రవేశపెట్టిన బడ్జెట్ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతున్నారని అందులో భాగంగానే ఈ నెల 10న వేలాది మందితో హైదరాబాదులో మహా ధర్నా నిర్వహిస్తున్నామని ఈ ధర్నాకు ప్రజలంతా పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐద్వ మహిళా సంఘం గ్రామ అధ్యక్షులు పున్నం అండాలు,కప్పల లక్ష్మి,నరసమ్మ, రాజమ్మ, మల్లమ్మ ,లింగమ్మ, పూలమ్మ, రామ్ అక్క ,గీతమ్మ, నాగమణి,కలమ్మ,అంజమ్మ,యాదమ్మ తదితరులు పాల్గొన్నారు

# సేఫ్టీ మోకులు ప్రతి గీత కార్మికుడు వినియోగించుకోవాలి

..ఎక్సైజ్ ఇంచార్జ్ సిఐ

చండూరు రూరల్,7ఫిబ్రవరి,ప్రభాతవార్త:

సేఫ్టీ మోకులు ప్రతి గీత కార్మికుడు వినియోగించుకోవాలని చండూరు ఎక్సైజ్ ఇంచార్జ్ సిఐ, కుర్మనాయకులు,తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ గౌడ్ అన్నారు.శుక్రవారం చండూరు మండల పరిధిలోని బోడంగిపర్తి గ్రామంలో సేఫ్టీ మోకుల వినియోగంపై కల్లు గీత కార్మికులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేఫ్టీ మోకుల ఉపయోగించడంవల్ల ప్రతి గీత కార్మికుడు తాటి చెట్టు ఎక్కేటప్పుడు ప్రమాదం నుండి బయట పడాలంటే కాటమయ్య రక్షణ కవచం చాలా అవసరమని ప్రతి గీత కార్మికుడు వినియోగించుకోవాలని తెలిపారు.సేఫ్టీ మోకులు లేకపోవడంవల్ల చాలామంది గీత కార్మికులు ప్రమాదాలకు గురి అవుతున్నారని అన్నారు.ప్రతి గీత కార్మికునికి కాటమయ్య రక్షణ కిట్టు ఒక రక్షణ కవచమన్నారు.రాష్ట్ర



ప్రభుత్వం గీత కార్మికుల కోసంసేఫ్టీ మోకులపై తీసుకున్న నిర్ణయాన్ని గీత కార్మికులు అందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమశాఖ అధికారులు రామారావు,రాకేష్, ఎక్సైజ్ కానిస్టేబుల్ ప్రభాకర్,నల్లగొండ టీం ట్రైనర్స్ వీరయ్య,శంకర్,గీత కార్మికులు అంజయ్య, నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలపై రాజీ లేని పోరాటాలు నిర్వహిస్తాం

మర్రిగూడ,7ఫిబ్రవరి,ప్రభాతవార్త:




భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండజిల్లా మహాసభల కరపత్రాలను మర్రిగూడ గిరిజన బాలుర హాస్టల్లో శుక్రవారం విడుదల చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 19,20న నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే జిల్లా మహాసభలలో జిల్లా వ్యాప్తంగా గత సంవత్సరకాలంపాటు నిర్వహించిన విద్యార్థి ఉధ్యమాల ద్వారా సాధించిన విజయాలను,జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగ సమస్యలపై భవిష్యత్ పోరాటాలకు కార్యాచరణ రూపొందించి ,విద్యారంగ సమగ్ర అభివృద్ధి కోసం చర్చించ నున్నట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్‌షిప్, ఫీజ్ రియంబర్స్‌మెంట్ విడుదలలో నిరాశకు గురిచేశారని, పెండింగ్‌లో ఉన్న 8350 కోట్ల స్కాలర్‌షిప్ ,రీయంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని ,అందుకు ముఖ్యమంత్రి చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో,జిల్లా ,రాష్ట్ర వ్యాప్తంగా ఆంధోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.దేశంలో మూడోసారి అధికారం లోకి వచ్చిన బిజెపి యుజిసి తీసుకువచ్చి విశ్వవిద్యాలయాలను తమ ఆధీనంలోకి తెచ్చుకోవడానికి ప్రయత్ని స్తుందన్నారు.యుజిసికి వ్యతిరేకంగా భారత విద్యార్థి ఫెడరేషన్ దేశవ్యాప్తంగా అనేక ఆంధోళనలు నిర్వహించి ందన్నారు. మర్రిగూడ మండలంలో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలని ,విద్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ విద్యార్థులు ,సంపత ్కుమార్, మనోజ్, వరుణ్, సైదా, మణి,ప్రశాంత్ ,తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ నో సిగ్నల్

..పట్టించుకోని బిఎస్ఎన్ఎల్ అధికారులు

...వినియోగదారులకు తప్పని తిప్పలు

..మూగబోయిన మొబైల్ ,ఇంటర్నెట్

...వినియోగదారులకు తప్పని తిప్పలు

...బిఎస్ఎన్ఎల్ సేవలపై కస్టమర్ల ఆగ్రహం

**చింతపల్లి,7ఫిబ్రవరి,ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలో గత కొద్ది రోజులగా బిఎస్ఎన్ఎల్ వన్ సేవలు సక్రమంగా రాక వినియోగ దారులు ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక టెలికాంశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోకపోవడంతో,బిఎస్ఎన్ వినియోగదారులు ఇతర నెర్వర్క్‌లోకి మారడం మినహా గత్యంతరం లేని పరిస్థితి దాపురించింది.. మండల కేంద్రంలో బిఎస్ఎన్ఎల్ కార్యాలయం గత కొన్ని నెలులుగా మూతపడటంతో టవర్స్ ఉత్సవ విగ్రహంలా మారిపోయాయని వినియోగదారులు వాపోతున్నారు.చాలా చోట్ల సిగ్నల్స్ సరిగ్గా రావడంలేదని అలాగే ఇంటర్నెట్‌కూడా చాలా స్లోగా వస్తోందని సోషల్‌మీడియా వేదికగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సిగ్నల్స్ లేనప్పుడు స్పెషల్ ఆఫర్లు పెట్టి ప్రయోజనం ఏమిటని ప్రశ్నిస్తుస్తున్నారు. ప్రస్తుతం జియో,ఎయిర్‌టెల్ తదితర ప్రైవేట్ సంస్థలు నెట్ చార్జీలు విపరీతంగా పెంచడంతో బిఎస్ఎన్ఎల్ బెటరని,ఇటువైపు వస్తే ,కొన్ని గ్రామాలలో బిఎస్ఎన్ టవర్లు పూర్తిగా ఎత్తివేయడంతో సిగ్నల్స్ అందక కొందరు ,విద్యుత్ సరఫరా ఆగిపోయి కొన్ని ప్రాంతాలలో సెల్ సేవలు దూరమవడంతో కొందరు ఏకంగా బిఎస్ఎన్ఎల్‌ను వదిలి ఇతర సేవలవైపు దృష్టి పెడుతున్నారు.ఈ విషయాలపై జిల్లా అధికారులు దృష్టి సారించి సెల్ వన్ సేవలు కస్టమర్లకు అందుబాటులో ఉండేవిదంగా చర్యలు తీసుకొని సేవలు మెరుగుపరిచాలని ,పరిస్థితి ఇలాగే కొనసాగితే,బిఎస్ఎన్ఎల్ సేవల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని వినియోగదారులు అభిప్రాయపడుతున్నారు.

### సిగ్నల్స్ రాక ఇబ్బందులు పడుతున్నాం: రియాజ్ పాషా చింతపల్లి:



గత కొన్ని రోజులుగా బిఎస్ఎన్ఎల్ సిగ్నల్స్ రాక ఇబ్బంది పడుతున్నాం. సిగ్నల్స్ వచ్చినా కాల్ చేసినప్పుడు మద్యలో కట్ కావడం,ఇంటర్నెట్ స్లోగా వస్తోంది.చాలా ఇబ్బందులు పడుతున్నాము,స్థానిక టెలికాంశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదు.జిల్లా అధికారులు ,ఇతర అధికారులు చర్యలు తీసుకొని సెల్‌వన్ సేవలు మెరుగు పరచాలని కోరుతున్నాము.

### ఆఫర్‌లతో అడ్డంగా ముంచారు: ఎల్లంకి రాధాకిషన్ ,చింతపల్లి:



జియో,ఎయిర్‌టెల్ తదితర ప్రైవేట్ సంస్థలు నెట్ చార్జీలు విపరీతంగా పెంచడంతో బిఎస్ఎన్ఎల్ బెటరని,సెల్‌వన్ సేవలోకి వచ్చాను.సెల్‌వన్ టవర్లు విద్యుత్ సరఫరా ఆగిపోతే సిగ్నల్స్ రావడంలేదు. ఇంటర్నెట్ స్లోగా వస్తుంది.బిఎస్ఎన్ఎల్ జిల్లా అధికారులు ,ఇతర అధికారులు చర్యలు తీసుకొని సెల్ వన్ సేవలు మెరుగుపరచాలని కోరుతున్నాను.

## క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

..ఏఎస్పీ మౌనిక

చింతపల్లి,7ఫిబ్రవరి,ప్రభాతవార్త:

చదువులతోపాటు క్రీడల్లో రాణించేవారికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఏఎస్పీ మౌనిక అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలో శుక్రవారం గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తిని నింపేందుకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్ యువతేజం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మండలస్థాయి కబడ్డీ పోటీలను జ్యోతి ప్రజ్వలన చేసి ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొత్తం 22 కబడ్డీ టీములు ఈ క్రీడల్లో పాల్గొనడం జరిగిందన్నారు.ఈ క్రీడలకు ప్రణవ గ్రూప్‌ఆఫ్ చైర్మన్ బూర్గు రవి జ్ఞాపికలను క్రీడాకారులకు జెర్సీలను అందజేయడం జరిగిందన్నారు.క్రీడలతో మానసిక, శారీరక ఉల్లాసం నెలకొంటుందన్నారు.ప్రతి ఒక్కరూ తమకు ఆసక్తి ఉన్న క్రీడల్లో రాణించేందుకు నిత్య సాధన చేయాలన్నారు.చిన్నతనం నుంచే గెలుపు ఓటమిలను అలవర్చుకుంటే జీవితంలో ఎలాంటి ఒడుదొడుకులు వచ్చినా తట్టుకునే అవకాశం ఉంటుందన్నారు.గెలుపొందిన విజేతలకు సిఐ నవీన్‌కుమార్,చింతపల్లి ఎస్ఐ యాదయ్య బహుమతులను అందజేశారు.ఈ క్రీడలకు సహకరించిన ప్రణవ గ్రూప్ చైర్మన్ బూర్గు రవి,క్రీడాకారులకు ,క్రీడాభిమానులకు,సిఐ,ఎస్ఐలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రమాకాంత్ శర్మ, మండల విద్యాధికారి నీరుడు అంజయ్య, ఎంపిడివో సుజాత,వివిద పాఠశాలల పిడిలు,క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.








## వామ్మో..చెట్లకిందే విద్యార్థుల వంటలు.. వడ్డనలు కూడా...

మర్రిగూడ,7ఫిబ్రవరి,ప్రభాతవార్త:



నిన్నకాదు...నేడు కాదు ఏండ్ల వ్యవధి దాటినా తీరని విద్యార్థుల వ్యధ.చెట్లకిందే వంటలు,వడ్డనలు.గాలి వాన వచ్చిరా అక్కడే బాధలను తట్టుకుని వంట ఏజెన్సీలు కట్టెలపై వంటలు చేయాల్సిందే. మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ జిల్లా విద్యామిషన్‌కు ,అధికారులకు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న ధోరణి పలువురి అపహాస్యానికి గురవుతున్నారు.జెడ్పీ హైస్కూల్లో మొత్తం 186 మంది విద్యార్థులు ఉండగా,24 మంది సిబ్బందితో విధులు నిర్వహించబడుతున్నారు. గత పాలకులు,మండల కేంద్రంలో ప్రజా ప్రతినిధులు వంటశాలను ఏర్పాటు చేయడంలో విఫలం అయ్యారు.ఏదిఏమైనా ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా శిధిలావస్థకు మారిన జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల మరమ్మత్తులను చేపట్టి ,తక్షణం వంటశాల నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా విద్యామిషన్ ద్వారా సంబందిత అధికారులను విద్యార్థుల తల్లిదండ్రులు ,విద్యార్థులు మర్రిగూడ మండల ప్రజలుకోరుకుంటున్నారు.

## మడేలయ్యగుడికి దర్వాజ ఏర్పాటు

...వీరమల్ల రాజుగౌడ్



**మర్రిగూడ,7ఫిబ్రవరి,ప్రభాతవార్త:** గట్టుప్పల్ మండలం అంతంపేట గ్రామంలో శుక్రవారం మడేలయ్య గుడికి మండల బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులు వీరమల్ల రాజుగౌడ్ తన సొంత ఖర్చు 20వేల రూపాయలతో మడేలయ్య గుడికి దర్వాజ ఇప్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు ఆయనకు శాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో అంతంపేట గ్రామ పెద్దలు, యువజన నాయకులు,మడేలయ్య కుల పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ పరివర్తన్ యువతకు ఉత్తేజం

**మర్రిగూడ,7ఫిబ్రవరి,ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు మండల కేంద్రంలో జెడ్పీ హైస్కూల్లో శుక్రవారం యువతకు కబడ్డీ పోటీలను మర్రిగూడ ఎస్ఐ ఎం.కృష్ణారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువతకు చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరమని,క్రీడలు మానసిక ఉల్లాసానికి,శారీరక ధృఢత్వానికి దోహదపడతాయని,స్నేహభావం పెంపొంది స్తాయన్నారు. మండలంలోని ఆయా గ్రామాలనుండి 11 టీంలు ఈ పోటీలలో పాల్గొన్నాయి.పోటీల నిర్వహణలో భాగంగా చివరిగా ఎరగండపల్లి, కుదాబక్షుపల్లి గ్రామాలకు నేడు ఫైనల్ పోటీలు నిర్వహించ బడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో వేదవతి, రమేష్, ప్రవీణ్, జంగయ్య, నరసింహ,సైదులు,సత్యనారాయణ, అనిల్, యాదయ్య, సందీప్, వినోద్, శిరీష,గీత,తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయ అభివృద్ధికి కృషి

కట్టంగూర్, ఫిబ్రవరి 7, ప్రభాత వార్త



కట్టంగూర్ మండల కేంద్రంలోని శ్రీ శ్రీ ఉమానాగలింగేశ్వర స్వామి దేవాలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని కట్టంగూర్ మాజీ జెడ్పిటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహాలు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం దేవాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుచుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుకయ్య గౌడ్, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, గౌడ సంఘం అధ్యక్షులు కొంపల్లి యాదయ్య గౌడ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్, ఆలయ పూజారి పెండ్యాల శివప్రసాద్ శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ ఎరుకల శ్రీను, మాజీ ఎంపీటీసీలు గట్టిగొర్ల సత్తయ్య, అయితగోని నరసింహగౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, గోషిక అంజన్ కుమార్, బుచ్చాల వెంకన్నగౌడ్, చెరుకు సైదులు,రెడ్డిపల్లి వీరస్వామి, గుండు శేఖర్ గౌడ్, గూనల లింగయ్య, కానుగు లింగయ్య, చెరుకు లక్ష్మయ్య, చెరుకు నాగరాజు, ఎరుకల శశి, ఐతగోని సైదులు గౌడ్, మేడి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ భవనానికి భూమిని కేటాయించాలంటూ మంత్రికి వినతి

కట్టంగూర్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



నల్లగొండ జిల్లా కేంద్రంలో గౌడ భవనానికి నిర్మాణానికి ఒక ఎకరం భూమిని కేటాయించి, రూ.5 కోట్లు మంజూరు చేయడంతో పాటు ధర్మభిక్షం, సర్దార్ సర్వాయి పాపన్నల విగ్రహాల ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు గౌడ సంఘం నాయకులు నల్లగొండ జిల్లాలో 2 లక్షల మంది గీత వృత్తిదారులు, గౌడ యువత, గౌడ విద్యార్థి గౌడ ఎంప్లాయిస్,గౌడ మహిళలు, గౌడ వ్యాపారస్తులు ఉన్నారని, నల్లగొండ జిల్లా కేంద్రంలో గౌడులకు భవనం లేక చుట్టుపక్క నియోజక వర్గాలకు చెందినవారి భవనాల్లో సమావేశాలు, సదస్సులు నిర్వహిస్తున్నారని, యువత కోచింగులు తీసుకొనుటకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కావున నల్లగొండ పట్టణంలో తమరి ద్వారా గౌడ భవనానికి ఒక ఎకరం భూమిని కేటాయించడంతో పాటు రూ.5 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తిచేశారు. అదే విధంగా జిల్లా కేంద్రం క్లాక్టవర్ సెంటర్ లో కల్లు గీత కార్మిక సంఘాల ఉద్యమ జాతీయ అధ్యక్షులు మాజీ పార్లమెంట్ సభ్యులు ధర్మభిక్షం విగ్రహ ఏర్పాటు చేయగలరని నల్లగొండ జిల్లా యావత్ గౌడలందరి తరఫున తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం, నల్లగొండ జిల్లా కమిటీ ద్వారా మంత్రికి విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంగా సనానంద గౌడ్, తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు భీమగౌని గీతా గౌడ్, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండాల మల్లేష్ గౌడ్, రాష్ట్ర గౌడ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు మొల్కపురి శ్రీకాంత్ గౌడ్ ఉన్నారు.

## ఉత్సవాలనిర్వహణకు సహకరించినందుకు..

నార్కట్పల్లి,ఫిబ్రవరి 07 ప్రభాతవార్త

చెరువుగట్టు వార్షిక బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా ప్రతిక్షణం సహకరిస్తూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసు కోకుండా రాత్రింబవళ్లు కష్టపడి పనిచేసిన జిల్లా యంత్రాంగానికి,పోలీస్ సిబ్బందికి ఉత్సవాల నిర్వహణ అధికారి కృష్ణ, ఆలయ కార్యనిర్వహణాధికారి నవీన్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.శుక్రవారం స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పోలీసు అధికారులను ఆలయ స్వామి వారి శేష వస్త్రాలతో సన్మానించారు.

## యువత క్రీడల్లో రాణించాలి

నార్కట్పల్లి, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త



యువత క్రీడల్లో రాణించాలని తన వంతు ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు నార్కెట్పల్లి మండలం తొండల్వాయి గ్రామ యువ నాయకులు బింగి మహేష్.శుక్రవారం గ్రామ కబడ్డీ క్రీడాకారులకు తన తండ్రి బింగి తిరుమలేష్ జ్ఞాపకార్థం క్రీడల్లో పాల్గొనేందుకు తన వంతు సహకారంగా జెర్సీలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## శంకరా దయ చూపవా

నార్కట్పల్లి, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త

లక్షల మంది భక్తుల నడుమ స్వామి వారిని ఒక్క క్షణమయినా చూసి తమ జన్మ ధన్యం చేసుకోవాలని సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు శంకరా దయ చూపవా ... అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వారి ఆవేదనను అధికారులు పట్టించుకోకపోతే భగవంతుడైనా పట్టించుకోవాలని కోరుతున్నారు భక్తులు.చెర్వుగట్టు దేవస్థానంలో జాతర సందర్భంగా సౌండ్ సిస్టమ్ ఆపరేట్ చేసిన వాళ్ళు అన్యమతస్తులు .సామాన్యులు ఎన్నో ఆశలతో ముందు రోజూ రాత్రి వచ్చి అక్కడే ఉండి కొండకు అన్ని వైపులా ఎక్కడ బడితే అక్కడ నిద్ర చేసి దేవుని దర్శనం కోసం పడిగాపులు కాసి జాగారం చేసిన వారు ఉపవాసం ఉంటే వారికేమో ఆమడ దూరం నుండే దేవుడిని చూసే లోపే తోసేసే వ్యవస్థ ఉన్నది.అలాంటిది దేవుని నమ్మని వాళ్ళు, గర్భగుడిలో దేవతా మూర్తుల ముందు తిరుగుతూ ఉండడం, అక్కడే ఉండి సౌండ్ సిస్టమ్ ఆపరేట్ చేయడం,ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు భక్తులు.మధ్య రాత్రి స్నానాలు చేసి దేవుడు కోసం పడిగాపులుకాసేవారు దేవుడికి దూరంగా, దేవుని నమ్మనివారు దేవునికి దగ్గరగా,అన్యమతస్తులను గుడిలోకి అనుమతించిన ఆలయ అధికారులపై చర్యలు తీసుకోవాలని మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని భక్తులు విన్నవించుకుంటున్నారు.మరి దీనిపై ఎటువంటి చర్యలు చేపడతారో వేచి చూడాలి...

## అధికారుల నిర్లక్ష్యం బాధాకరం

నార్కట్పల్లి, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త

ఏర్పాట్ల పేరుతో భక్తులను ఇబ్బందులకు గురిచేయడం బాధాకరంగా ఉందని, ఎంతో దూరంనుండి వచ్చే భక్తులను పోలీసులు అడ్డుకోవడం తనకు ఎంతో బాధ కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు శివ సతి క్రాంతి. తెలంగాణ శ్రీశైలంగా విరాజిల్లుతూ భక్తుల కొంగుబంగారంగా నిలుస్తున్న నార్కట్పల్లి మండలం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఎంతో ప్రాశస్త్యం కలిగిన స్వామి వారి అగ్నిగుండాలు కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని కొలుచుకుని మొక్కులు తీర్చుకోడానికి వచ్చే ముసలివాళ్ళు, చిన్నారులను అదుపు చేయడానికి పోలీసులు అవలంబిస్తున్న తీరును ఆమె తప్పు పట్టారు.ఎండోమెంటు అధికారులు కూడా పట్టించుకోకపోవడం మరింత బాధాకరమని అన్నారు.ఉత్సవాల సమయంలో సుదూర ప్రాంతాల నుండి ఎంతో ఆశగా వచ్చే భక్తులపట్ల మానవీమతాభావంతో ఉండాలని కోరారు.







## అండాలు మృతదేహానికి మండలి చైర్మన్ గుత్తా నివాళి

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త :



చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన రూపని భిక్షం సతీమణి అండాలు అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆగ్రామంలోని మృతురాలి నివాసానికి వెళ్లి అండాలు పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, తెలంగాణ ఉద్యమ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పల్లపు బుద్ధుడు, గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి సోషల్ మీడియా ఇంచార్జ్ పట్ల జనార్ధన్, నాయకులు జనపాల శ్రీను, కురుపతి లింగయ్య, ఉయ్యాల నరేష్, మేడబోయిన శ్రీను, అనంతుల శంకర్ ఉన్నారు.

## బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన బత్తుల మల్లేష్ గౌడ్

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ను చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన టీపీసీసీ ప్రచార కమిటీ కార్యవర్గ సభ్యుడు,మధుయాష్కీ యువసేన రాష్ట్ర కన్వీనర్ బత్తుల మల్లేష్ గౌడ్ హైదరాబాద్ మాసబ్ ట్యాంక్లో ని దామోదరం సంజీవయ్య భవన్లో ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు అర్హులైన ప్రతిఒక్కరికీ అందజేసి ఆదుకోవాలని, ప్రభుత్వ పథకాలల్లో బీసీలకు పెద్దపీట వేయాలన్నారు. కార్పొరేట్ కంపెనీలతో బీసీల కులవృత్తులు దెబ్బతిన్నాయని, వాటిని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన చైర్మన్ త్వరలోనే సబ్సిడీ రుణాలు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## పార్టీలకతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు

**నార్కట్పల్లి, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త** ప్రజా ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని చెరువుగట్టు కాంగ్రెస్ నాయకులుఅన్నారు.ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా గ్రామానికి చెందిన దయ్యాల మల్లయ్యకి 60,000/,కొమ్ము సాయి కుమార్ కి 41,000/ రూపాయల చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్దిదారులకు అందజేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ రెగట్టే రాజ శేఖర్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వారాల రమేష్,పిఎసిఎస్ డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రేగట్టె నవీన్ రెడ్డి,మల్గ శంకర్,యువజన కాంగ్రెస్ నాయకులు కూకుట్ల శ్రీకాంత్,గౌరీదేవి రాజు,గాదరి వెంకట్,వంటేపాక శేఖర్,భీంపాక శంకర్,వనం సతీష్ తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా స్వామి వారి ఊరేగింపు

జనసంద్రంగా మారిన చెర్వుగట్టు పుణ్యక్షేత్రం
హర హర మహాదేవ శంభో శంకర....
పంచాక్షరీ నామంతో మార్మోగుతున్న చెర్వుగట్టు
భక్తుల రద్దీతో కిటకిటలాడుతున్న చెర్వుగట్టు
శాస్త్రోక్తంగా స్వామి వారి అగ్నిగుండాలు



**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త** జిల్లాకే తలమానికంగా నిలుస్తున్న తెలంగాణ శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవ స్థానంలో స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగు తున్నాయి. గట్టు ప్రాంతమంతా ఆధ్యాత్మి కతతో, పంచాక్షరీ నామస్మరణతో మార్మోగు తోంది. బ్రహ్మోత్స వాలలో భాగంగా శుక్రవారం తెల్లవారుఝామున స్వామి వారి అగ్నిగుండాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. అత్యంత భక్తి శ్రద్ధలతో చలిని లెక్క చేయక అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని నిప్పులపై నడిచి తమ మొక్కులు తీర్చుకున్నారు. చెర్వుగట్టు గట్టుపై స్వామి వారి అగ్నిగుండాలలో నడవటం సమస్త పాప క్షయకరమని ఇక్కడి భక్తుల నమ్మిక. శైవాగమన శాస్త్ర ప్రకారం ఆలయ ప్రధానా ర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ శాంతి హోమ ములు నిర్వహించిన అనంతరం అగ్నిగుండాల ఏర్పాటు చేశారు. అధికారులు మరియు పోలీసు సిబ్బంది ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. అనాదిగా స్వామి వారి అగ్నిగుండాలలో నడవటం వలన ప్రజలు తాము చేసుకున్న పాపాల ప్రక్షాళణ అయి సమస్త రోగ బాధలు, గాలి వంటివి శరీరాన్ని విడిచి పోతాయని భక్తుల ప్రగాఢ నమ్మిక. భగభగ మండే నిప్పు కనికల్లో "ఓం నమశ్శివాయ నీవే రక్ష "అంటూ భక్తులు చేసిన శివనామ స్మరణలతో చెరువుగట్టు క్షేత్రం మార్మోగి పోయింది, భక్తులు పరవశించిపోయారు. నిప్పులు ఏర్పాటు చేశాక మొదటగా అర్చకులు ఆలయ ప్రాంగణంలో మేళ తాళాలతో స్వామి వారి ఊరేగింపు నిర్వహించిన అనంతరం నిప్పులపై నడవగా వారి వెంట శివనామ స్మరణ చేస్తూ, వివిధ విన్యాసాలు చేస్తూ శివసత్తులు, ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న అధికారులు, పోలీసు సిబ్బంది నిప్పులపై నడిచారు. అనంతరం భక్తులు నిప్పులపై నడిచేందుకు అనుమతించారు. కార్యక్రమం ఆసాంతం ఎటువంటి అపశ్రుతి జరగ కుండా పోలీసు సిబ్బంది , ఫైర్ డిపార్ట్ మెంటు బందో బస్తు ఏర్పాటు చేశారు. రాష్ట్రం నలుమూలల నుండి కూడా శివత్తులు అధిక సంఖ్యలో ఉత్సవాలలో పాల్గొనడానికి తరలి రావడం ఈ సంవత్సరం ప్రత్యేకతగా నిలిచింది. శివసతులు, పోతురాజుల విన్యాసాలు భక్తులను అబ్బురపరిచాయి.



### పర్వత వాహన సేవ

శైవాగమ శాస్త్ర ప్రకారం నిర్వహిస్తున్న ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు స్వామి అమ్మవార్లను వివిధ వాహనాలపై ఆలయ మాడవీధులలో ఊరేగింపు నిర్వహిస్తారు. ఈ క్రమంలో భాగంగా శుక్రవారం తెల్లవారు ఝామున స్వామివారి అగ్నిగుండాల కార్యక్రమానికి ముందు స్వామివారిని మాడవీధులలో పర్వత వాహనంపై ఊరేగింపుగా తీసుకువచ్చారు. గుడి లోపలికి వెళితే గానీ దర్శనిమవ్వని స్వామి అమ్మవార్లు తమ ఎదురుగా కనిపించే సమయం కొరకు వేయి కళ్ళతో ఎదురుచూసిన భక్తులు ఈ సన్నివేశాన్ని తిలకించి పులకించి పోయారు. శివనామస్మరణతో స్వామి అమ్మవార్లను స్థుతిస్తూ వాహనం వెంట ఊరేగింపులో పాల్గొని భక్తి భావంతో పరవశించిపోయారు. తమ కష్టాలను తీర్చు పరమేశ్వరా అంటూ కొలుచుకున్నారు.

### వీరముష్టి వంశస్థులే ముందు

స్వామి వారి అగ్నిగుండాలు కార్యక్రమానికి ఆనవాయితీ ప్రకారం యాదాద్రి జిల్లా రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం (పెద్ద తుమ్మల గూడెం) గ్రామానికి చెందిన వీరముష్టి వంశస్థుడు భీమయ్య గుమ్మడికాయ కొట్టి ప్రారంభించి ప్రధాన అర్చకునితో పాటు నిప్పులపై నడిచారు. అనంతరం భక్తులు, దేవాలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు అందరు అగ్నిగుండాలలో నడిచి స్వామివారికి తమ మొక్కులను సమర్పించు కున్నారు. స్వామివారి బ్రహ్మోత్స వాలలో కళ్యాణం తర్వాత అత్యంత ప్రాశస్త్యం కలిగిన అగ్నిగుండాలు కార్యక్రమానికి అనాదిగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ పాపాలను హరించాలని కోరుతూ నిప్పులపై నడుస్తారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మోత్సవాల అధికారి కృష్ణ, ఆలయ కార్యనిర్వహణాధికారి నవీన్ కుమార్, అర్చక బృందం, దేవాలయ సిబ్బంది ఇంద్రసేనారెడ్డి, మహేందర్ రెడ్డి, నరేష్, యాదగిరి, రాంబాబు, వంశీ, అధికారులు, చెర్వుగట్టు, నార్కట్‌పల్లి, యల్లారెడ్డిగూడెం సహ వివిధ గ్రామాల నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

### ఉత్సవాలలో ప్రత్యేక పూజలు

చెర్వుగట్టు బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం తెల్లవారు ఝామున స్వామి వారి పర్వత వాహన సేవ, అగ్నిగుండాలు, గణపతి పూజ, కుంకుమార్చన, శ్రీ ఎల్లమ్మ బోనాలు, త్రిచవిధానేన సౌరపారాయణం, దీక్షాహోమము, బలిహరణ, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభి షేకములు, బిల్వార్చన, నీరాజన మంత్ర పుష్పాము, తర్థప్రసాదవినియోగము, సాయంత్రం ఉపనిష్పత్పారాయణ, దీక్షా హోమ ములు, మన్యుసూక్త హోమములు, బలిహరణ, నీరాజన మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వినియోగములు నిర్వహించారు.

### ఉత్సవాలలో నేడు.....

శుక్రవారం రాత్రి తెల్లవారితే శనివారం తెల్లవారుజామున దోపోత్సవము – అశ్వవాహన సేవ (అర్చకులు డా॥.పి.రామలింగేశ్వర శర్మ చే వ్రు గ య ా త్రా వి నో ద ము ప్ర వ చ న ము)

# మాతా శిశు మరణాలను తగ్గించడాన్ని సవాల్ గా తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 7** శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్ లో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఆశ కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి సాధించి అన్ని రంగాలలో మనిషి ముందుకెళుతున్నప్పటికీ అవగాహన లోపం, మూఢ నమ్మకాల కారణంగా ఇంకా అక్కడక్కడ గ్రామీణ ప్రాంతాలలో ప్రసవం సందర్భంగా, ప్రసవానంతరం మాతా, శిశు మరణాలు సంభవించడం బాధాకరమని అన్నారు. ఇకపై జిల్లాలో ఎలాంటి మాతా శిశు మరణాలు సంభవించకుండా చూడాల్సిన అవసరం ఉందని, ఈ విషయాన్ని ప్రభుత్వ వైద్యులు, ఆశా కార్యకర్తలు సవాలుగా తీసుకోవాలని చెప్పారు. ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ,గ్రామాల పరిధిలో ఒక్క మాతా శిశు మరణం సంభవించకూడదన్న లక్ష్యం తో పనిచేస్తే మాత శిశు మరణాలు తగ్గిపోతాయన్నారు. గత రెండు నెలలతో పోలిస్తే జిల్లాలో మాత, శిశు మరణాల సంఖ్య తగ్గిందని, ఇందుకు గాను ఆమె వైద్య అధికారులు, ఆశ కార్యకర్తలను అభినందిస్తూ ...మాత శిశు మరణాలు లేని జిల్లాగా నల్గొండ జిల్లాను తీర్చి దిద్దాలని ఆమె కోరారు. ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా అన్ని ఏరియా ఆస్పత్రులు ,ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. మాతా శిశు మరణాలు తగ్గించేందుకు గ్రామీణ ప్రాంత మహిళలు, ప్రత్యేకించి గర్భిణీ స్త్రీలు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. పౌష్టికాహారం తీసుకోవడం, సరైన సమయానికి వైద్య పరీక్షలు చేయించుకుని పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా పుట్టే విధంగా చూడడంతో పాటు, గర్భిణి స్త్రీ సైతం ఆరోగ్యంగా ఉండేలా అవగాహన కల్పించాలని అన్నారు. గర్భం దాల్చిన తర్వాత గ్రామాలలోని ఆశ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి వారికి ఆరోగ్య సంరక్షణ పై అవగాహన కల్పించాలని, అవసరమైతే వైద్యాధికారులు గర్భిణీ స్త్రీలకు కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు. ప్రసవం కష్టం అయ్యే కేసులు, కవల పిల్లలు ,హై రిస్క్ కేసులను మాత్రమే జి జి హెచ్, ఏరియా ఆసుపత్రులకు పంపించాలని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల వారిగా సమీక్ష నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ డాక్టర్ మాతృనాయక్, డాక్టర్లు స్వరూప రాణి, వందన, డిప్యూటీ డిఎంహెచ్వోలు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, ఆశ కార్యకర్తలు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.




## నల్గొండ వార్త

# ఉద్యోగులకు ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తా

జిల్లా కలెక్టర్



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 7** శుక్రవారం నల్గొండ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, నల్గొండ జిల్లా శాఖ రూపొందించిన టి జి ఓ డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ఉద్యోగుల పాత్ర మరువలేనిదన్నారు. జిల్లాలో టీజీవో భవన నిర్మాణానికి స్థలాన్ని గుర్తిస్తే వెంటనే కేటాయి స్తామని ఆమె తెలిపారు .అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాల అమలులో గజిటెడ్ అధికారులు ఎప్పటికప్పుడు తమ వంతు కృషి చేస్తూ నల్గొండ జిల్లాను మరింత అభివృద్ధి పథంలో తీసుకు వెళ్ళేందుకు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో జిల్లా గజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్‌తో పాటు, రాష్ట్ర గెజిటెడ్ అధికారుల సంఘం సభ్యులు (పేర్ల జాబితా జత చేయనైనది)తదితరులు. మాట్లా డారు. ఈ కార్యక్రమంలో జిల్లా గజిటెడ్ అధికారుల సంఘం సభ్యులు, జిల్లా అధికారులు హాజరయ్యారు



# పీఏ పల్లిని ప్రత్యేక ఎంపీటీసీ స్థానంగా ప్రకటించాలి....

ఎంపీడీవోకు వినతిపత్రం అందించిన గ్రామస్తులు



**పెద్ద అడిశర్లపల్లి,07 పిబ్రవరి ప్రభాతవార్త:** పీఏ పల్లి మండల కేంద్రం ఎంపిటిసి స్థానంలో మునావత్ తండా గ్రామపంచాయతీ ని విలీనం చేయడం పట్ల నిరసిస్తూ శుక్రవారం నాడు ఎంపీడీవోకు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. ఇప్పటికే మండల కేంద్రంలో పీఏ పల్లి గ్రామపంచాయతీలో 3300 ఓట్లు ఉండగా అదనంగా గిరిజన మునావత్ తండాను కలపడంతో రేపు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లను కోల్పోయే అవకాశం ఉందని గతంలో మాదిరిగా ఉన్న మునావత్ తండాను బాలాజీ నగర్ లో గాని దుగ్యాలలో గాని ఉంచాలని డిమాండ్ చేశారు. గ్రామస్తుల అభిప్రాయం లేకుండా కనీసం నోటిఫికేషన్ కూడా విడుదల చేయకుండా అధికారులు ఇష్టానుసారంగా ఎంపీటీసీల స్థానాల పునర్విభజన చేపట్టడం సరికాదని తక్షణమే పీఏ పల్లి మండల కేంద్రాన్ని ప్రత్యేక ఎంపీటీసీ స్థానంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొర్ల సైదమ్మ శ్రీనివాస్, గ్రామస్తులు పేర్ల లక్ష్మయ్య ధర్మాపురం సీనయ్య అలుగుబెల్లి శ్రీనివాస్ రెడ్డి బొల్లిగోర్ల కొండల్,పిల్లి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

# శ్రీ లింగ బసవేశ్వర స్వామి దేవాలయ హుండీ లెక్కింపు

బీబీనగర్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:

మండలంలోని పడమటి సోమారం గ్రామంలోని శ్రీ లింగ బసవేశ్వర స్వామి వారి దేవాలయ హుండీ శుక్రవారం లెక్కించారు. గత 10 నెలల హుండీ ఆదాయం 8,71,424 రూపాయల తోపాటు వెండి, బంగారం ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ సంధిగారి బస్వయ్య, దేవాలయ ఇన్స్పెక్టర్ వెంకటలక్ష్మి, ఈవో నరేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఆల్వ రామకృష్ణ రెడ్డి, ధర్మకర్తలు ఆలేటి బలరాం, నడికుడి వెంకటేష్, ఆల్వ గోపాల్ రెడ్డి, గోరుకంటి సుజాత, వంటల శ్రీశైలం, కొమ్మగోని భాస్కర్ గౌడ్, గ్రామ పెద్దలు తంతరపల్లి ప్రదీప్ గౌడ్, బద్దం అంజయ్య, జిట్టా కృష్ణారెడ్డి, గండు అంజయ్య, వాకిటి యాదిరెడ్డి,



యర్రబోతు భాస్కర్, గండు రాజు, ఆల్వ బలవంతరెడ్డి, బండారి కిషోర్ గౌడ్, జరుపుల జయందర్ సింగ్, సంధిగారి హరిప్రసాద్, దినేష్, పూజారులు జరుపుల రాంసింగ్, పుణ్యసింగ్, యలమంచి రాజశేఖర్ శర్మ, దేవాలయ సిబ్బంది వీరయ్య, వాణి, గండు మల్లయ్య, బొమ్మగోని నర్సింహా, బొమ్మగోని శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.

# సిరివేని కుంటలో అడవి దున్న హల్చల్

**ఫలించిన అటవీ శాఖ అధికారుల రెస్క్యూ ఆపరేషన్**

**ఎట్టకేలకు అడవి దున్న మృతి**

**మత్తు ఇంజక్షన్ ఎక్కువ మోతాదు ఇవ్వడంతో మృతిచెందిందా...?**

**ప్రమాదవశాత్తు మృతి చెందిందా?**



భువనగిరి రూరల్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:

గత కొన్ని రోజులుగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని వివిధ మండలాలలో కనిపించి తప్పించుకు తిరుగుతున్న అడవి దున్న గురువారం రాత్రి భువనగిరి మండల పరిధిలోని మాదారం తండా, రావి పహాడ్ తండా, జంపల్లి, బొల్లేపల్లి సిరివెనీకుంట, తో పాటు ఆయా గ్రామాలలో



సంచరించినట్లు గుర్తించిన రైతులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించగా హుటా హుటిన సిరివెనుకుంట పరిధిలోని సంఘటన స్థలాన్ని చేరుకొని సంతరిస్తున్న అడవి దున్నను గుర్తించి మత్తు ఇంజక్షన్ ఇవ్వడంతో పరుగులు తీస్తూ కొండల్లోకి ఎక్కిన దున్న ప్రమాదవశాత్తు జారి పడి అడవి దున్న మృతి చెందినట్లు జిల్లా అటవీ శాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అడవి శాఖ జిల్లా అధికారిని పద్మజ రాణి మాట్లాడుతూ,.. గత కొన్ని రోజుల అటవీ శాఖ అధికారులు 4 బ్యాచులుగా ఏర్పడి విడివిడిగా వెతికినట్లు ఆమె తెలిపారు .కొన్ని రోజుల నుండి విపరీతంగా తిరిగి నీరసమై ఉండడంతో దున్న అనారోగ్యానికి గురైనట్లు తెలిపారు. శుక్రవారం భువనగిరి మండలం రెడ్డి నాయక్ తండ, సిరివెన్నెకుంట గుట్ట శివారులో ఓ గుట్ట పైకెక్కి సంతరిస్తూ కనిపించగా దున్నను సర్వ ప్రయత్నాలు చేసి మత్తు ఇంజక్షన్ ఇవ్వగా ప్రమాదవశాత్తు ఆ గుట్ట పై నుండి జారిపడి చనిపోయినట్టు తెలిపారు. అడవి అధికారుల ప్రయత్నం చివరకు విఫలమైందని, ప్రభుత్వ నియమా నిబంధనల ప్రకారం అటవీ శాఖ అధికారులు పంచనామ నిర్వహించినట్లు ఆమె తెలిపారు.

# ఫామ్ హౌస్ నాయకులకు కులగణణ పై మాట్లాడే హక్కు లేదు

**తీన్మార్ మల్లన్న విషయంలో మాట్లాడేంత టైమ్ లేదు,**

భువనగిరి రూరల్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

:ఫామ్ హౌస్ లో ఉంటూ కులగణలో పాల్గొనకుండా అధికార పార్టీ పై మాట్లాడే హక్కు లేదని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. భువనగిరిలో ఓ కార్యక్రమానికి హాజరైన ఆయన మీడియాతో మాట్లాడారు. తీన్మార్ మల్లన్న విషయంలో నాకు మాట్లాడేంత టైమ్ లేదని, మాట్లాడం వేస్ట్ అన్నారు. ఆ విషయంపై టీపీసీసీ, ఏఐసీసీ, క్రమశిక్షణ చైర్మన్ చిన్నారెడ్డి నోటీసులు ఇచ్చినట్లు పేపర్లో చూశానన్నారు. ప్రభుత్వం చేసిన సర్వే లో 56.6 శాతం బిసిలు ఉన్నట్లుగా తేలిందని అన్నారు. దొంగ కుటుంబ సర్వేలో 51 శాతం తేల్చిండు దాని గురించి మాట్లాడడం లేదన్నారు. రాజకీయంగా నేను ఉన్నాను అనే ఉనికి కోసం మాట్లాడుతూన్నారని, బడుగు బలహీన వర్గాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ఖచ్చితంగా బిసి రిజర్వేషన్లు అమలు చేస్తామని .వర్గీకరణ విషయంలో కూడా వెనకడుగు వేసే ప్రసక్తి లేదన్నారు. 90 శాతం ఉన్న జనాభా కోసమే తెలంగాణ వచ్చిందన్నారు. దొరలు భూస్వాములు, ఫామ్ హౌస్ లో ఉండేందుకు కాదని ఎద్దేవా చేశారు .మండలిలో అందరూ బైకాట్ చేయగా కవిత ఉండడం తో అందరూ మళ్ళీ వచ్చి కూర్చున్నారన్నారని, దీన్నిబట్టి అర్థం అవుతుందన్నారు. మీకు లెక్క మేము ఆధార, బదర సర్వే



చేయలేదని, మేము చేసిన సర్వే ప్రజల ముందు పెట్టామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ ఉర్ రెహమాన్ అవేస్ చిస్తీ, మాజీ మున్సిపల్ చైర్మన్లు బర్రె జహంగీర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ ఎస్సి విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, డిసిసి ప్రధాన కార్యదర్శి ఎండి మజర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, ఇటుకల దేవేందర్, పిట్టల బాలరాజు, శివాలయం చైర్మన్ కొల్లూరి రాజు, మాజీ కౌన్సిలర్లు పడిగల ప్రదీప్, ఈరపాక నరసింహ, ఎండి సలావుద్దీన్, కాల్య నాగరాజు, ఏడు మేకల మహేష్, పల్లెర్ల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతాయని హెడ్కానిస్టేబుల్ నాగిరెడ్డి అన్నారు. శుక్రవారంజిల్లా ఎస్పి శరత్చంద్రపవార్ అదేశాల మేరకు మిషన్పరివర్తన్ యువతేజం కార్యక్రమంలో భాగంగా మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో వాడపల్లి పోలీసుల అధ్వర్యంలో క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు గంజాయి వంట చెడు వ్యసనాలకు లోను కావద్దని, విద్యాబోధనను సక్రమంగా అలవర్చుకోవాలన్నారు. మండలస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా మండలస్థాయిలోగెలుపొందిన క్రీడాకారులను డివిజన్స్థాయికి పంపనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు భాస్కర్, ఖయ్యూం, కోటయ్య, సతీష్, కార్తీక్, సైదులు, గోపాలకృష్ణ, హోంగార్డులు చంద్రశేఖర్, రషీద్, శేఖర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రియానగర్లో విశ్వక్సేన ఆరాధనతో వైభవంగా బ్రహ్మోత్సవములు ఆరంభం

మేళ్లచెరువు ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

మండలంలోని రామాపురం గ్రామ పంచాయితీ పరిధిలోగల రెయిన్ ఇండ ట్రీయస్ ప్రియానగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీసీతారామచంద్ర లక్ష్మణ హనుమ ఆలయ ంలో శు క్రవారం విశ్వకే ్సన ఆరాధనతో వార్షిక కళ్యాణ బ్రహ్మోత్స వములు అత్యంత వైభవంగా ఆరంభమయా ్యయి. చెరుకువాడ పద్మ వెంకటేశ్వరరావు దంపతులు పీటలపై ఆశీనులు కాగా వేద పండితులు శాస్రోక్తంగా మ ం త్రోచ్చరణతో ఉత్స వ ప్రారంభ స ్నపనము, తిరుమంజనం, పంచామృత అభిషేకములు, వివిధ పూలతో అలంకరణ, నూతన వస్త్రముల సమర్పణ, శ్రీవిష్ణు సహస్రనామ స్తోత్రపారాయణములు, పుణ్యాహవచనము, రక్షాబంధనం, రుత్విగ్వరణం, అంకురార్పణము, దైవనామస్మరణ భజనలు, పల్లకీసేవలు, గుడిసేవలు, మంగళహారతులు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్య క్రమాల్లో జనరల్ మేనేజర్ సీతారాంరెడ్డి దంపతులు, సెక్యూరిటీ డీజీఎం వెంకటేశ్వర్లు దంపతులు, వేద పండితులు జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, మారేపల్లి పవన్కుమారాచార్యులు, బొర్రా రాజ గోపాలం, స్వర్ణ యాజివె వ శివాచార్య, అన్ని విభాగాల అధికారులు, కాలనీలోగల ఉద్యోగులు, కుటుంబాల సభ్యులు, పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు.

# బూరుగడ్డలో ఘనంగా గోపూజా

హుజూర్ నగర్ రూరల్, ఫిబ్రవరి7 ,



ప్రభాతవార్త:హుజూర్ నగర్ మండలంలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆదివరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రము లో సాంప్రదాయబద్ధంగా గోపుజాను నిర్వహించారు. శుక్రవారం స్వామివారికి ప్రాతఃకాల పూజ, నిత్యఅర్చనల అనంతరం గోపూజ మహోత్స వం అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ పూజల్లో దాతలు నాళం శ్రీనివాసరావు రమణ , ఉప్పతల ఉదయ శ్రీ , అఖిల, జ్యోతి, స్వరూప. నాగ సాయి దీపక్ లు ప్రత్యేక పూజలు చేశారు. తదుపరి భక్తులకు స్వామి వారి దర్శనం, తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్యగౌడ్ , ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్, మేరీగ కవిత, వేముల నరసింహారావు, కోల కృష్ణ ప్రసాద్, పెనుబేల్లి హనుమంతరావు, ఆలయ అర్చకులు హరీష్ కుమారా చార్యులు, ఈవో ఎంపీ లక్ష్మణరావు, శ్రీనివాస్. గోపి. ఎలమంచమ్మ. రాధా, కళావతి ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్పీఎఫ్ సిబ్బంది ఉద్యోగ నిరతి

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానంలో పనిచేసే ఎస్పీఎఫ్ ఏఎస్సై రాజు తన ఉద్యోగ నిరతిని చాటుకున్నాడు. వివరాలలోకి వెళితే ... శుక్రవారం హైద్రాబాద్కు చెందిన రాజశేఖర్రెడ్డి అనే భక్తుడు శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసి దేవస్థానం ఆవరణంలో తన పర్సు ను పోగొట్టుకోగా, పర్సు ను కనుగొన్న ఏఎస్సై రాజు సదరు భక్తుడికి అందజేశారు. పర్సు లో రూ. 5వేల నగదు, ఏటీఎం కార్డు ఉన్నాయి. ఈ సందర్భంగా భక్తులు ఏఎస్సై రాజుకు ధన్యవాదాలు తెలపగా, దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏ. భాస్కరరావు అభినందించారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదగిరిగుట్ట పాత విద్యుత్ సబ్స్టేషన్లో మరమ్మత్తులు నిర్వహించనున్నందున నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడునని విద్యుత్ శాఖ ఏఈ ఎంవీఎస్ నాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కొత్తగుండ్లపల్లి, పాతగుండ్లపల్లి, బీసీ కాలనీలు, నల్లపోచమ్మ వాడలో డొమెస్టిక్, నాన్ డోమియా, ఏజీఎస్ వినియోగదారులతో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని తెలియజేశారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

# కోళ్లలో వచ్చే వైరస్ ల, పట్ల తగు జాగ్రత్త లు పాటించాలి

.మాడుగులపల్లి, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త.

మండలం లో, ఉన్న కోళ్ల రైతులకు తెలియ చేయునది ప్రస్తుతం రాష్ట్రంలో కోళ్లకు ప్రబలుతున్న వైరల్ జబ్బుల పట్ల, తగు జాగ్రత్త లు పాటించాలని, ఇందుగుల లో శుక్రవారం నాడు ఫౌల్ట్రీ ఫామ్ లను పరిశీలించారు, అధిక మొత్తంలో కోళ్ల అనారోగ్యం బారిన పడి మరణిస్తున్నాయని, అనారోగ్యంగా ఉన్న కోళ్లకు తగిన చికిత్స అందించాలని, చనిపోయిన కోళ్లను సరైన పద్ధతిలో పూడ్చి పెట్టవలెనని చనిపోయిన కోళ్ల నుండి ఆరోగ్యకరమైన కోళ్లకు రోగాలు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.చనిపోయిన కోళ్లను ఎట్టి పరిస్థితుల్లో కుంటలు, కాలువలు, బహిరంగ ప్రదేశాలలో పడవేయవద్దని , కోళ్ల ఫామ్ లలో పనిచేసే సిబ్బంది, రైతులు తగు జాగ్రత్తలు పాటించాలి, అదేవిధంగా కోళ్ల ఫారాల లో, పెరటి కోళ్లను పెంచే ఇళ్లల్లో కూడా శానిటైజేషన్, క్రిమిసంహారక మందులు చల్లె



విదంగా తగు జాగ్రత్త లు తీసుకోవాలని,అధిక సంఖ్యలో కోళ్ల మరణిస్తే అట్టి సమాచారాన్ని మండల పశు వైద్య అధికారి, డాక్టర్ వినయ్ కుమార్ కు తెలియ పరచి తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.

# ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి

త్రిపురారం. ప్రభాతవార్త:

బ్యాంకులు తదితర రుణ సంస్థలు అందించే ఆర్థిక సహాయాన్ని సక్రమంగా వినియోగించుకోవడంలో ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసీ కౌన్సిలర్లు పడిశల సైదులు, రమాదేవి లు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలకు ఆర్థిక అక్షరాస్యత, బ్యాంకు సేవలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ సమీక్ష సమావేశంలో భారతీయ రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శకాలమేరకు బ్యాంకులో ఖాతా తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు, ఖాతా వినియోగం,కుటుంబ, వ్యక్తిగత బడ్జెట్, బ్యాంకు ఖాతా రకాలు,ఈ కేవైసీ, వ్యక్తిగత, పంట, ముద్ర, విద్య రుణాలతో పాటు డిజిటల్ లావాదేవీలు, సైబర్ క్రైమ్స్, రూపే ఏటీఎం కార్డు ఉపయోగాలపై



వారికి అవగాహన కల్పించారు. అంబుడ్స్ మెన్ , ఆర్థిక అక్షరాస్య శిబిరం యొక్క ప్రాముఖ్యతలు, బ్యాంకింగ్ సేవల గురించి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ రామావత్ శంకర్ తదితరులున్నారు.

# మెగా ఉచిత వైద్యా రోగ్య శిబిరాన్ని చేసుకోవాలి

త్రిపురారం. ప్రభాతవార్త:

గ్రామీణ ప్రజలకు ప్రభుత్వ వైద్యాన్ని చేరువ చేసే క్రమంలో వారికి ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ఆశా డే కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 10న 1 నుండి 19 సంవత్సరాల పిల్లలందరికీ నట్ట ల కొరకు పంపిణీ చేసే మందుల పంపిణీ పై అవగాహన కల్పించారు. అదేవిధంగా ఈనెల 8న మండల కేంద్రంలోని దుబ్బా క్వార్టర్స్ లో అనేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండల వై ద్యాధికారి డాక్టర్ రమావత్ శంకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య ఆరోగ్య శిబిరాన్ని



విజయవంతం చేసేలా ఆశా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ వైద్య శిబిరంలో క్ష య, హెచ్ఐవి లతో పాటు మధుమేహం, రక్తపోటు, థైరాయిడ్ తదితర దీర్ఘకాలిక రోగగ్రస్తుల కు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేయ నున్న ట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# క్రీడా నైపుణ్యాలను వెలికి తీయాలి

త్రిపురారం. ప్రభాతవార్త:

యువతను సన్మార్గంలో నడిపించే క్రమంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పరివర్తన్ యువతేజం కార్యక్రమం కింద నిర్వహిస్తున్న క్రీడలలో విద్యార్థులతో పాటు యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీయాలని హాలియా పోలీస్ వలయాధికారి జనార్ధన్ గౌడ్ అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్ యువతేజం సందర్భంగా నిర్వహించిన కబడ్డీక్రీడల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థి దశలోనే క్రీడ నైపుణ్యాలను పెంపొందించుకునే లక్ష్యంతో పలు క్రీడల్లో పాల్గొని శారీరక దారుఢ్యం, మానసిక ప్రశాంతత, స్నేహ సంబంధాల పెంపు కొరకు కృషి చేయాలన్నారు. ఈ కబడ్డీ క్రీడలో వివిధ పాఠశాలకు చెందిన 10 జ ట్లు పాల్గొనగా త్రిపురారం మొదటి బహుమతి, కంప సాగర్ ఆదర్శ పాఠశాల ద్వితీయ బహుమతి, మాటూరు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు తృతీయ బహుమతులు సాధించగా వారికి బహుమతులతో పాటు మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్, స్థానిక ఎస్ఐ వై. ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వల్లా రవికుమార్ యాదవ్, ఫిజికల్ డైరెక్టర్లు మజ్జిగపు కరుణాకర్ రెడ్డి, ఏడుకొండలు, లలిత, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వరి పంటలో వచ్చే మార్పులపై రైతులకు అవగహన

మాడుగులపల్లి, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త.



మండలం లోని, కన్నెకల్, పూసల పాడు గ్రామాల లో వరి పొలాలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి శివరాం, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలలం లోని పలు గ్రామాల వరి పంట నాటు వేసిన కొన్ని రోజులు, నెలకే వరి పొట్ట (ఈనూతుందని) కంకి వస్తుందని, సరైన రోజులు నిండక ముందే వరి పొట్టదశకు చేరుకోవడం తో, పలు గ్రామాలలో రైతులు ఆందోళన చెందుతున్నట్లు, రైతుల నుండి వస్తున్న పిర్యాదుల మేరకు, శుక్రవారం నాడు కన్నెకల్, పూసల పాడు గ్రామాలలో వరి పంటను పరిశీలించి,కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్ర వేత్తల సలహాల మేరకు,రైతులకు నారుమడి దశ నుంచి కంకి దశకు చేరుకునే వరకు రైతులు పాటించాల్సి న తగు జాగ్రతల పై రైతులకు అవగహన కల్పించిన వ్యవసాయ అధికారి, ఈ కార్యక్రమం లో, వ్యవసాయ విస్తరణ అధికారులు, గోపాల్, పార్వతి,శిరీష ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ వార్త

# పెన్షనర్లకు అదాయ పన్ను రద్దు చేయాలి: విద్యుత్ ఉద్యోగుల జేపసి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



విద్యుత్‌శాఖలో ఉద్యోగం చేసిన విశ్రాంత ఉద్యోగ పెన్షనర్లకు అదాయం పన్ను రద్దు చేయాలని విద్యుత్ ఉద్యోగుల సంఘం జేఏసి నాయకులుడిమాండ్ చేశారు. శుక్రవారం స్థానికంగా సంఘం నాయకులు మారం శ్రీనివాస్, విజయ్‌కుమార్, అంజనేయులు, షఫీ, దయాకర్‌రెడ్డి, ముత్తయ్యలుమాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విశ్రాంత ఉద్యోగులకు అందిస్తున్న పెన్షన్ జీతం కాదని, సేవలకు పరిహారంగా జీవన భృతిగాచెల్లిస్తారని, పెన్షన్ అదాయం పన్ను కూడా చెల్లించి రిటైర్డ్ అయిన తర్వాత తమ జీవనం గడుపుకునేందుకు ఇచ్చే భృతి అదాయం కింద ఎలా లెక్కిస్తారన్నారు. దీనిపై న్యాయస్థానాలు సుమోటో కార్స్ స్పందించి విశ్రాంత ఉద్యోగుల పెన్షన్‌పై అదాయపన్ను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలోతుమ్మల నారాయణ, సల్మాన్, రామ్‌రెడ్డి, పర్వతాలు, రాంబాబు, వీరభద్రయ్య, బి.రాజేశ్వర్‌రావు, శివ, రవీందర్, సత్తార్, మురళీధర్‌రావు, నర్సిం హ్మారావు,తదితరులు పాల్గొన్నారు.

# యువతి చీరతో ఉరివేసుకొని అత్మహత్య

-సతీష్ వేధింపులే కారణమంటూ..మృతురాలి తండ్రి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

ఓ యువతి తన ఇంట్లోనే బాత్రూంలో చీరతో ఉరివేసుకొని అత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం మిర్యాలగూడ మండలంకొత్తగూడెంలో చోటు చేసుకుంది. మిర్యాలగూడ రూరల్ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తగూడెం గ్రామానికి చెందిన సుమారు 40ఏళ్ల మద్దెల సతీష్‌కు పెళ్లయి ఇద్దరూ సంతానం కాగా, వాటర్ సర్వీస్‌సింగ్ సెంటర్‌ను నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. అయితే అదే గ్రామానికి చెందిన వల్లా సైదులుకు ఇద్దరు కుమార్తెలు కాగా వారిలో పెద్ద కుమార్తె వాణి(19)ని సతీష్ అనే వ్యక్తి నువ్వంటే ఇష్టం..ప్రేమించాలని గడచిన అరు నెలలుగా వెంటపడుతూ వేధిస్తున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో శుక్రవారం వాణి తన ఇంట్లోని బాత్రూంలోకి వెళ్లి చీరతో ఉరివేసుకొనిఅత్మహత్యకు పాల్పడిందని చెప్పారు. గమనించిన కుటుంబ సభ్యులు అసుపత్రికి తరలించే ప్రయత్నం చేసినా అప్పటికే మృతి చెందింది. అయితే సతీష్ వేధింపుల కారణంగా తన కుమార్తె అత్మహత్య చేసుకుందని మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తున్నట్లుగ్రామీణ ఎస్ఐ-2 వెంకటేశ్వర్లు తెలిపారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతాయని హెడ్‌కానిస్టేబుల్ నాగిరెడ్డి అన్నారు. శుక్రవారంజిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ అదేశాల మేరకు మిషన్‌పరివర్తన్ యువతేజం కార్యక్రమంలో భాగంగా మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో వాడపల్లి పోలీసుల అధ్వర్యంలో క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు గంజాయి వంట చెడు వ్యసనాలకు లోను కావద్దని, విద్యాబోధనను సక్రమంగా అలవర్చుకోవాలన్నారు. మండలస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా మండలస్థాయిలోగెలుపొందిన క్రీడాకారులను డివిజన్‌స్థాయికి పంపనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు భాస్కర్, ఖయ్యూం, కోటయ్య, సతీష్, కార్తీక్, సైదులు, గోపాలకృష్ణ, హోంగార్డులు చంద్రశేఖర్,రషీద్, శేఖర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగుల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

నేరేడుచర్ల ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త)

నులి పురుగుల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పున్న నాగిని కోరారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈనెల 10న నిర్వహించే జాతీయ నులి పురుగులు నివారణ కార్యక్రమంపై ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులకు, అంగన్వాడీ టీచర్లకు, నిర్వహించిన శిక్షణా సమావేశంలో మాట్లాడుతూ 1నుండి 19 సంవత్సరాల పిల్లలలో ఎక్కువగా పరాన్న జీవి ద్వారా సంక్రమించే నులి పురుగులు, కొంకి పురుగులు, ఏలిక పాములు ప్రేగుల లో చేరి పిల్ల లో రక్త హీనత,పోషకాలు లోపం, ఆకలి లేకపోవడం, కడుపు నొప్పి,వికారం, బలహీనత, బరువు తగ్గడ వంటి లక్షణాలు కనబడతాయని. నులి పురుగులు సంక్రమించకుండా భోజనానికి ముందు, టాయిలెట్ ఉపయోగించిన తరువాత ప్రతి సారి చేతులు శుభ్రముగా కడుక్కోవాలని అన్నారు నులి పురుగులు నివారణ కొరకు



1నుండి 2సంవత్సరాల పిల్లలకు సగం మాత్ర,2నుండి 19సంవత్సరాల పిల్లలకు ఒక అల్బెండ జోల్ 400 ఎంజి మాత్ర వెయ్యాలన్నారు అన్ని ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలలో అంగన్వాడీ కేంద్రంలో ఈ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.వ్యక్తి గత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సల్వాది శ్రీనివాస్ కె.ధనమ్మ సూపర్ వైజర్ జీఎం.నర్సయ్య హెల్త్ అసిస్టెంట్ ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు

## బాలికల ఉన్నత పాఠశాల లో యుక్త వయసు బాలికల ఆరోగ్య అవగాహన

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 7, (ప్రభాత వార్త) :

హుజూర్ నగర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం యుక్త వయసు బాలికలు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యల పట్ల అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రము ఖ గైనకాలజిస్ట్ డాక్టర్ గంపల శిరీష ఈ సందర్భంగా యుక్త వయసులో బాలికలు ఎదుర్కొం టున్న ఆరోగ్య సమస్యల గురిం చి సుదీర్ఘంగా వివరించి తీసుకో వాల్సిన జాగ్రత్తలను తెలిపారు. అలాగే విద్యార్థినులు అడిగిన సమస్యలకు పరిష్కార మార్గా లను చక్కగా తెలియజే శారు పాఠశాల ప్రధానోపాధ్యాయురా లు శ్రీమతి జయప్రద మాట్లాడు తూ పాఠశాలల్లో చదివే వారంతా పేద మధ్యతరగతి బాలికలు కావున మహిళా డాక్టర్ గంపల శిరీష ఉచిత ఆరోగ్య అవగాహ న సదస్సు ఏర్పాటు



చేసినందు కు ముందుకు రావడం అభినంద నీయమని వారికి పాఠశాల ఉపా ధ్యాయుల తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయు లు శైలజ, ఆర్ విజయ, షబానా మాధవి, కరుణ, అపర్ణ, జీవన, రామనరసమ్మ, కమలమ్మ, విజ యలక్ష్మి, జానీ బేగం, వనజ, పీడీ జనార్ధన్ రెడ్డి, విద్యార్థిని లు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను నిరసిస్తూఈనెల10న ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 7, (ప్రభాత వార్త) :

కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశ పెట్టిన బడ్జెట్ పేదలను ముంచే విధంగా ఉందని సిపిఎం మండల కార్యదర్శి పోసన బోయిన హు స్సేన్ అన్నారు. శుక్రవారం హు జూర్ నగర్ పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశం పిన్న పురెడ్డి వెంకటరెడ్డి అధ్యక్ష తన జరిగింది.ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టానికి గతేడాది కేటాయించిన రూ 86 వేల కోట్లకు రూ 63 వేల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టడం జరిగిందన్నారు. ఈ పథకానికి రెండున్నర లక్షల కోట్లు అవసరం ఉండగా నామ మాత్రపు కేటా యింపులు చేసి వ్యవసాయ కా ర్మికులకు తీవ్ర అన్యాయం చేశా రని విమర్శిం చారు. ఏడాదికి 200 రోజులు పని దినాలు పెంచుతూ రోజుకి కూలి 600 రూపాయలు ఇవ్వాలని వ్యవ సాయ కార్మిక సంఘాలు దేశ వ్యాప్త పోరాటాలు చేస్తున్న ప్పటికీ పట్టించుకోలేదన్నారు. పట్టణ ప్రాంతాలలో కూడా అధిక సంఖ్యలో నిరు పేదలు ఉన్నందు న పట్టణ ఉపాధి హామీ వారికి కూడా వర్తింపచేయాలని డిమాం డ్ చేశారు. ఈ బడ్జెట్ కార్పొరేట్ సంస్థలకు అనుకూ లంగా పేద లకు పూర్తిగా అన్యాయం చేసేలా బడ్జెట్ ఉన్నదని విమర్శించారు. విద్య వైద్య రంగాల్లో కేటాయిం పులు బీహార్ కు సంబంధించిన బడ్జెట్ లాగా



కనిపిస్తుందన్నారు. ఈ బడ్జె ట్ ను బిజెపి రాజకీయ ప్రయోజనాల కోసం పెట్టిన బడ్జె ట్ ల ఉందని విమర్శించారు. అన్ని రంగాల్లో బడ్జెట్లో జరిగిన మోసాలపై కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా ఈనెల 10న ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వ ర్యంలో ఇందిరా పార్కు వద్ద నిర్వహించే ధర్నాకు పెద్ద ఎత్తున రైతులు, కూలీలు కార్మి కులు, యువతి యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయ ప్రదం చేయాలని పిలుపునిచ్చా రు. ఈ కార్యక్రమం లో మండల కమిటీ సభ్యులు తంగెళ్ల వెంకట చంద్ర నెట్టి వెంకటేశ్వర్లు చందాల బిక్షం, మాదూరి,నరసింహచారి, షేక్ కాశిమ్, వెల్లంశెట్టి వీరస్వామి సిద్దల వెంకటయ్య, షేక్. సైదా ఆవుల సైదులు, తదితరులు పాల్గొన్నారు

## సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

గరిడేపల్లి, ఫిబ్రవరి 7, (ప్రభాతవార్త) :

మండల కేంద్రమైన గరిడేపల్లి లో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాల కు నిరసనగా సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం ఆందోళన కార్యక్రమం చేపట్టారు. మిర్యాలగూడ కోదాడ ప్రధాన రహదారిపై సిపిఎం పార్టీ నాయకులు రాస్తా రోకో చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లు రైతులు, కార్మికులు, నిరుద్యోగులకు వ్యతిరేకంగా ఉందని ఆయన ఆరోపించారు. ఈ బిల్లును వ్యతిరేకిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రైతు రాజ్యమని చెబుతూ ప్రవేశపెట్టిన బిల్లు ద్వారా రైతాంగానికి ఒరిగిందేమీ లేదని అన్నారు. వ్యవసాయానికి సబ్సిడీలు మొత్తం ఎత్తివేసి రైతు రాజ్యం అని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కార్పొరేట్ల కు కొమ్ముకాస్తూ నాటికి 75 శాతం ఉన్న రైతులను కార్మికులకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని ఆయన విమర్శించారు. కేవలం 20 శాతం ఉన్న పెట్టుబడిదారుల చేతుల్లోకి మొత్తం సంపద వెళుతుందని ఆయన ఆరోపించారు. మొత్తం దేశాన్ని ప్రైవేట్ పరం



చేస్తూ రైల్వేలు, విమానాశ్రయాలు, బొగ్గు, గనులు చివరికి దేశానికి ఆదాయం అందిస్తున్న ఎల్ఐసి ని కూడా ప్రైవేట్ వ్యక్తుల్లో పెట్టి ఈ దేశాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. అంతేకాక కేంద్ర ప్రభుత్వం కులం మతాల మధ్య చిచ్చు పెడుతూ దేశ సమగ్రతను నష్టపరుస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య మాజీ సర్పంచ్ లు దోసపాటి భిక్షం, యమ గాని వెంకటేశ్వర్లు, అంబటి భిక్షం, మాజీ ఎంపీటీసీ సుశీల, సారెడ్డి సైదిరెడ్డి, మండవ సైదులు, రాయిరాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# హుజూర్ నగర్ వార్త

## గడ్డివామి దగ్ధం - రూ.60 వేల ఆస్తినష్టం

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త)

హుజూర్‌నగర్ పట్టణంలోని సుందరయ్యనగర్ కాలనీకి చెందిన పర్వత వీరస్వామికి చెందిన గడ్డివామి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించడంతో పూర్తిగా దగ్ధమైనట్లు బాధితుడు వీరస్వామి గురువారం తెలిపారు. గడ్డివామి దగ్ధమవుతున్న విషయం గమనించి అగ్నిమాపకశాఖ అధికారులకు స్థానికులు సమాచారం అందించడంతో వారు వచ్చి మంటలు పూర్తిగా ఆర్పివేశారు. అయితే ఈ విషయంలో ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోకుండా గడ్డివామి మాత్రం పూర్తిగా అగ్నికి ఆహుతైంది. తన పశువుల కోసం నిల్వ చేసిన గడ్డి పూర్తిగా దగ్ధం కావడంతో రూ.60వేల ఆస్తినష్టం జరిగినట్లు తెలిపారు. ఈ విషయంలో పోలీసులకు విచారణ కోసం ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో పూల రవీందర్ గెలుపు తథ్యం

గరిడేపల్లి, ఫిబ్రవరి 7, (ప్రభాతవార్త) :

ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పూల రవీందర్ గెలుపు తథ్యమని ఎస్టీయు రాష్ట్ర అధ్యక్షులు ఎం. పర్వత రెడ్డి అన్నారు. మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులను శుక్రవారం ఆయన ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి, ప్రభుత్వ విద్యారంగంలో మౌలిక సదుపాయాల కల్పనకు చట్టసభల్లో బలమైన గొంతుకను వినిపించేందుకు పూల రవీందర్ ను అత్యధికం మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఎస్ టి యు జట్టు ఉపాధ్యాయ అధ్యాపక సంఘాలు ఉమ్మడిగా పూల రవీందర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నిర్ణయించాయని విషయాన్ని ఆయన గుర్తు చేశారు. విద్యారంగం తో పాటు సామాజిక అభివృద్ధి కాంక్షించే ప్రతి ఒక్కరు పూల రవీందర్ కు ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు, డి ఏ బకాయిలు, పి.ఆర్.సి సాధన మోడల్ స్కూల్, కస్తూరిబా పాఠశాలల సమస్యలపై ఉద్యమిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు ఒరుగంటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కూలీల ఆటోబోల్తా ఇరువురికి గాయాలు

నేరేడుచర్ల, ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త)



నేరేడుచర్ల పట్టణం హుజూర్ నగర్ రోడ్డులోని స్పందన కళాశాల సమీపంలో కూలీల ఆటో బోల్తా పడి ఇరువురికి గాయాలైన ఘటన శుక్రవారం జరిగింది,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని దిర్శించర్ల గ్రామానికి చెందిన 8 మంది దినసరి కూలీలు అదే గ్రామానికి చెందిన ఆటోలో గరిడేపల్లి మండలం పొనుగోడులో ఇంటి స్లాబ్ వేయడానికి వెళ్లి తిరిగి వస్తుండగా స్పందన కళాశాల వద్ద ఆగి ఉన్న బస్సు ను తప్పించబోయి ఆటో పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో దిర్శించర్లకు చెందిన వేముల రామయ్య (45) ఉప్పి మంగమ్మ (55) లకు తీవ్ర గాయాలు కాగా వారిని వెంటనే స్థానికులు 108లో మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మరో ముగ్గురికి స్వల్ప గాయాలైనాయి. రోడ్డు మీద అడ్డంగా పడి ఉన్న ఆటోలను స్థానికులు తొలగించి ట్రాఫిక్ ను పునరుద్ధరించారు.




# బేగంపేటలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం

## ఆరుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం

రాజాపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్తాజాపేట



మండలం బేగంపేట గ్రామంలో మహిళ యువతకు టైలరింగ్ నేర్చుకోవడానికి కుట్టు శిక్షణ కేంద్రం శుక్రవారం ఆరుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బేగంపేట గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో ప్రారంభించారు . ఈ ప్రారంభోత్సవానికి ఆరుట్ల కమలాదేవి కోడలు సుశీలమ్మ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా యువతులు ఈ కుట్టు శిక్షణ కేంద్రం నేర్చుకుని సక్రమమైన పద్ధతిలో ఉపయోగించుకుంటే స్వామి రామానంద ట్రస్టు ద్వారా శిక్షణ నేర్చుకున్న వారికి సర్టిఫికెట్లు పంపిణీ చేస్తామని అన్నారు. గ్రామంలోని వృద్ధులకు ఆసరాగా చేతి కర్రలకు పంపిణీ చేసారు . ఈ కార్యక్రమంలో పాల్గొని కమ్యూనిస్టు పార్టీ జిల్లా నాయకులు కొల్లూరి రాజయ్య మండల కార్యదర్శి చిగుళ్ల లింగం మాట్లాడుతూ ఆరుట్ల రామచంద్రారెడ్డి తో పని చేసిన చరిత్ర బేగంపేట గ్రామానికి ఉన్నదని అన్నారు ఆనాడు భూ పంపకం చేయడంలో వ్యక్తి తొలగించడంలో బద్దం నరసింహారెడ్డి మూల బాలయ్య బలిజ వీరయ్య జిట్ట రామచంద్రారెడ్డి చిగురుల మల్లయ్య వీరందరూ ఆరుట్ల రామచంద్రారెడ్డి స్థలంలో పనిచేసినటువంటి చరిత్ర ఈ గ్రామానికి ఉన్నదని అన్నారు ఇటువంటి సేవా దృక్పథం ఉన్నందుకు ఆరుట్ల ఫౌండేషన్ కు ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ ఈ గ్రామ కార్యదర్శి మూల హరినాథ్ బాబుపేట వెంకటయ్య మూల పోచయ్య వెంకటయ్య రైతు సంఘం మండల నాయకుడు ఉగ్గ కరుణాకరు పాల్గొని కార్యక్రమంలో గ్రామస్తుల తోటి ఈ కార్యక్రం నిర్వహించినందుకు అభినందనలు తెలియజేస్తూ సుశీలమ్మ ని సన్మానించారు. అనంతరం జంగం వగడాల శివప్రసాద్ వైద్య కార్యక్రమంలో పాల్గొని ఇంట్లో భోజన సదుపాయం కల్పించి భాగస్తులై గ్రామానికి సేవ చేసినందుకు సుశీలమ్మ కి సన్మానం చేసారు. జంగం శ్రీశైలం శివప్రసాద్ తదితరులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజలను మోసం, పథకాల అమలు విఫలంలో దొందూ దొందే

## బిజెపి రాష్ట్ర నాయకులు నీరటి చంద్రమోహన్.

రాజపేట ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



పథకాల అమలు విఫలంలో, ప్రజలను మోసం చేయడం విషయంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు దొందు దొందేనని బిజెపి రాష్ట్ర నాయకులు నీరటి చంద్రమోహన్ విమర్శించారు. శుక్రవారం రాజపేట విలేకరులతో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచినప్పటికీ ఎక్కడేసిన గొంగడి అక్కడే ఉందని,6 గ్యారంటీలు 66 పథకాలు 420 హామీలు అమలు కాక కాలయాపన చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని గతంలో టిఆర్ఎస్ ఏ విధంగా అయితే చేసిందో అదే బాటలో నడుస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ పదే పదే మోసం చేయబోతుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు నీరటి చంద్రమోహన్ అన్నారు. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చాక పేద ప్రజలను ఆదుకునే పార్టీ భారతీయ జనతా పార్టీ అని ఆయన అన్నారు. వివిధ రాష్ట్రాలలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ పేదలకు ఇల్లు ఇవ్వడం జరిగిందని, కేంద్రం బడ్జెట్ ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉన్నదన్నారు. మళ్లీ మళ్లీ నరేంద్ర మోడీ యొక్క సర్కార్ తీసుకొద్దామని ప్రజలు అభిప్రాయంలో ఉన్నారన్నారు.

# దామోదర్ రెడ్డి మరణం సిపిఐ పార్టీకి తీరని లోటు

## బోలగాని సత్యనారాయమోటకొండూర్

మోటకొండూర్ ఫిబ్రవరి 7



సింగిరెడ్డి దామోదర్ రెడ్డి మరణం సీపీఐ పార్టీకి తీరని లోటు అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ అన్నారు మండల కేంద్రంలో వట్టూరు మధిర గ్రామం గంగ బావి గ్రామంలోకామ్రేడ్ సింగిరెడ్డి దామోదర్ రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం , సిపిఐ సీనియర్ నాయకులు బోలగాని లక్ష్మీనా రాయణ,వ ండల మండల సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు, మండల కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్న, మండల కౌన్సిల్ సభ్యులు సుధా గాని వెంకన్న, నల్ల రాములు, గువ్వ వెంకన్న ,పల్లె శీను, కర్రె సిద్ధులు, జీవక్కలపల్లి పాండు, పల్లె పవన్, జీవకాలపల్లి గణేష్, కుటుంబ సభ్యులు సింగిరెడ్డి నర్సిరెడ్డి, అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన క్లాస్మేట్స్

తుర్కపల్లి ,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1998 99 సంవత్సర పూర్వ పూర్వ విద్యార్థి లక్ష్మ చిన్న లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన అంకిరెడ్డి శ్రీనివాస్ ముదిరాజ్ మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి తోటి పూర్వ విద్యార్థుల బృందం కుటుంబానికి 85,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమతో చదువుకున్న తోటి పూర్వ విద్యార్థి మరణించడం చాలా బాధాకరమని అన్నారు. రాబోవు కాలంలో అతని కుటుంబ సభ్యులను అన్ని విధాలుగా ఆదుకొని సహాయ సహకారాలను అందజేస్తామని, కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు

# ఉపాధిహామీ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

తుర్కపల్లి ,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



ఉపాధిహామీ కూలీలకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సిలివేరు దుర్గయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఉపాధి హామీ పనిమీద ఆధారపడి జీవిస్తున్న కూలీలకు సకాలంలో బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వ అధికారులు వెంటనే చర్య చూపి సకాలంలో పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. కూలిలకిస్తున్న 600కూలి నుంచి 700 రూపాయలు పెంచాలని, పురుషులతో సమానంగా మహిళలకు కూడా వేతనాలు చెల్లించాలని కోరారు. గతంలో జరిగిన ఉపాధి హామీలో అవకతవకలపై విచారణ చేపట్టి అవినీతి సొమ్మును రికవరీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కొన్ని గ్రామాల్లో ఉపాధిహామీలో పనిచేయని వారికి కూడా జాబ్ కార్డులు ఇస్తున్నారని, ఉపాధి హామీ పథకాన్ని దుర్వినియోగం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డి మరోసారి గెలిపించండి:

ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:

ఉపాధ్యాయ, అధ్యాపక,విద్యారంగం సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా తనను గెలిపించాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కోరారు. మండలంలో టీఎస్ యుటిఎఫ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య మాట్లాడుతూ యుటిఎఫ్ అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్సీ నర్సిరెడ్డి నామినేషన్ దాఖలు వేశారని తెలిపారు. ప్రస్తుత యం.ఎల్.సి నర్సిరెడ్డి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం విద్యా పరిరక్షణ కోసం కృషి చేయడం జరిగిందని రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయుల ను కోరారు. విద్యా రంగములో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని,సి. పి.ఎస్ విధానం రద్దు చేయాలని, పెండింగ్ డి.ఎ.లను విడుదల చేయాలని,గురుకుల,మోడల్ స్కూల్ఉపాధ్యాయులకు 10 వద్దు కింద వేతనాలు చెల్లించాలన్నారు.ఉచిత ఆరోగ్య కార్డులు ఇవ్వాలని,కెజిబివి ఉపాధ్యాయులకు సమ్మె కాలం వేతనం ఇవ్వాలన్నారు.కనీస స్కేల్ ను అమలు చేయాలని,వారి సర్వీస్ ను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో టాప్రా జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ లింగ అరుణమ్మ ,పూర్వ కోశాధికారి ఈటికలా మల్లేశం,కె.జి.బి.వి. కన్వీనర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పోత్నక్ కుటుంబానికి అండగా ఉంటాం మంత్రి: కోమటిరెడ్డి

భువనగిరి రూరల్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

:రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతో కలిసి శుక్రవారం భువనగిరి పర్యటనకు విచ్చేసిన సందర్భంగా ఇటీవల సతీ వియోగం పొందిన పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ ఇంటికి హాజరై పోత్నక్ రోజా చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని ప్రమోద్ కుమార్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ కుటుంబం అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అవేస్ చిస్తీ, మాజీ మున్సిపల్ చైర్మన్లు బర్రె జహంగీర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగ ప్రవీణ్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, డిసిసి ప్రధాన కార్యదర్శి ఎండి మజర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, వివిధ సంఘాల నాయకులు బట్టు రామచంద్రయ్య, సురపంగ శివలింగం ,ఇటుకల దేవేందర్, పిట్టల బాలరాజు, శివాలయం చైర్మన్ కొల్లూరి రాజు, మాజీ కౌన్సిలర్లు పడిగల ప్రదీప్, ఈరపాక నరసింహ, ఎండి సలావుద్దీన్, కాల్య నాగరాజు, ఏదు మేకల మహేష్, ఎండి మసూద్, పల్లెర్ల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు

# పట్టణ ప్రజలు అభివృద్ధికి సహకరించాలి

ఆలేరు ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

ఆలేరు నగర పురపాలక సంఘం ప్రజలు నివాస గృహములు, వాణిజ్య గృహముల యజమానులు సకాలంలో ఇంటి పన్నులు, నల్ల బిల్లులు, వృత్తి వ్యాపార లైసెన్సులు, చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించగలరని కమిషనర్ బి శ్రీనివాస్ కోరారు. శుక్రవారం పట్టణం లో వ్యాపార సముదాయముల షాపుల యజమానులతో వృత్తి వ్యాపార లైసెన్సులు పొందగలరని వారికి అవగాహన కల్పించారు..వారి వెంట మేనేజర్ బి.జగన్ మోహన్, యు. శారద జూనియర్ అసిస్టెంట్లు మరియు వార్డ్ ఆఫీసర్లు ఉన్నారు.



## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఆవిష్కరణ

*నూతనకల్... ఫిబ్రవరి 7 ప్రభాతవార్త*

.. మండల కేంద్రంలోని చింత బజార్ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తీగల కరుణశ్రీ దంపతులు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి సర్దార్ పాపన్న గౌడ్ అని, వారి పోరాట స్పూర్తిని మనం ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన ఆశయ సాధనకోసం అందరం పనిచేయాలి ఆయన పోరాట స్పూర్తిని అలవర్చుకోవాలన్నారు. సర్దార్ సర్వాయి పాపాన్న గౌడ్ పోరాట చరిత్రను, వారసత్వాన్ని ముందు తరాలకు, అందించే ప్రయత్నం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బండపల్లి శ్రీను, మొగుళ్ళ శ్రీరాములు, మారగాని వెంకటాచలం, బూడిద మల్లయ్య, మద్దెల సురేందర్, బండపల్లి బుచ్చి రాములు, బండపల్లి సాయిలు, బండపల్లి లింగయ్య(పోస్ట్) కనకటి యాదగిరి, మారగని వెంకన్న గౌడ్, బండపల్లి యాదగిరి, బండపల్లి సాగర్, మొగుళ్ల రవి, మొగుళ్ళ వెంకన్న, పూజల కోటయ్య, కొత్వలా ఉప్పలయ్య, ముత్యం ప్రసాద్, బత్తిని లింగయ్య, బత్తిని నారాయణ, భూపతి వెంకన్న అండెం శ్రీరాములు, బత్తిని లక్ష్మయ్య, బూడిద శ్రీనివాస్ బండపల్లి మహేష్ , బండపల్లి చంద్రు, బండపల్లి సంపత్, బూడిద శ్రీకాంత్, బండపల్లి జలంధర్ మారగని రమేష్, బండి మహేష్, బండి అనిల్, బత్తిని కళ్యాణ్, గౌడ సంఘం సభ్యులు, యూత్ సభ్యులు, మహిళాలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## మండల సమగ్ర అభివృద్ధికై పోరాడుదాం

*నూతనకల్.. ఫిబ్రవరి 7 ప్రభాతవార్త.*

ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా మండల అభివృద్ధికి తోడ్పడతాయని మండల ప్రజలు ఎంత ఆశించినా గానీ ఫలితాలు మాత్రం నిరాశే మిగిల్చాయని ఐఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డిమాండ్ కర పత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. వివిధ రాజకీయ పార్టీలు అభివృద్ధి గురించి గొప్పలు చెప్పారే తప్ప ఆచరణలో ఒక్క అడుగు ముందుకు వేయడం లేదన్నారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని ప్రభుత్వాలను ఎద్దేవా చేశారు. ఇతర మండలాలతో పోల్చుకుంటే నూతనకల్ మండలం అభివృద్ధిలో చాలా వెనుకబడిందని అన్నారు. గత ప్రభుత్వంలో మండల అభివృద్ధి జరగలేదని మండల ప్రజలు అధి కమొత్తంలో కాంగ్రెస్ కు ఓట్లు వేస్తే అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయినా కానీ మండల ప్రజల సమస్యలు అదేవిధంగా ఉన్నాయన్నారు. మండలంలో జన్నారెడ్డి ప్రతాపరెడ్డి వారసుల భూములకు సుమారు 1680 ఎకరాలు భూములను పేద ప్రజలకు పట్టాలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సారెస్పీ కాలువలను మెరుగుపరిచి మండల చివరి ఆయకట్ట వరకు నీరందించాలన్నారు. మండల కేంద్రంలో ఇంటర్ కళాశాల, గురుకుల, మోడల్ స్కూల్ ను ఏర్పాటు చేయాలని అన్నారు. మండల కేంద్రంలో డ్రైనేజీ కాలువలు, స్ట్రీట్ లైట్లు



వేయాలని, గ్రంథాలయం కు సొంత బిల్డింగ్ నిర్మించాలని, అదేవిధంగా నిత్యం రద్దీగా ఉండే రోడ్డుపైన బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలని అన్నారు. మండల రైతాంగ చిరకాల కోరిక మినీ మార్కెట్ యార్డును ఏర్పాటు చేయాలని, మండల కేంద్రంలో భూమిలేని పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని , అడ్డగోలుగా జరుగుతున్న అక్రమ ఇసుక రవాణా, బొగ్గు బట్టీల వ్యాపారాన్ని అరికట్టాలని, యువత మద్యానికి బానిసై మత్తుపదార్థాలకు బానిసై చెడిపోతున్నారని వాటిని కూడా నివారించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు సుంకిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మండల నాయకులు దగ్గుల మల్లయ్య, గడ్డం శీను, బోలగాని ఉప్పలయ్య, ఉప్పల మణికుమార్, పులుసు క్రాంతి కుమార్, చీమల నరేష్, మున్న మధు, ముప్పాని మధు, పంతం రామచంద్రు, పులుసు మహేష్, కూసు పరమేష్, ప్రశాంత్, ఎల్లేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# ఏ బి సి వర్గీకరణ సాధించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

*తిరుమలగిరి ఫిబ్రవరి 7 ప్రభాతవార్త.*

తెలంగాణ రాష్ట్రంలో ఏబీసీ లు సాధించిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు అని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. తిరుమలగిరి మండల కేంద్రం లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించి విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇరిగేషన్ మరియు సివిల్ సప్లై మినిస్టర్ ఉత్తంకుమార్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ మరియు బీసీ కులగణన ప్రక్రియ చైర్మన్ గా మంత్రులు సీతక్క దామోదర్ రాజనర్సింహ కొండ సురేఖ పొన్నం ప్రభాకర్ సభ్యులుగా ఎస్సీ వర్గీకరణ ఏ బి సి శాస్త్రీయ పరంగా సాగింది. ఆయన తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం ఏబిసిడి వర్గీకరణ, కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీ కులగనన చేపట్టిందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. ఎస్సీ వర్గీకరణ 60 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదని. ఎస్సీ వర్గీకరణ చేపట్టిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫిబ్రవరి 4వ తేదీ న సామాజిక న్యాయ దినంగా ప్రకటించామన్నారు. పదేళ్లు ప్రభుత్వంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఏనాడు మాదిగల పక్షాన లేదని ఆయన విమర్శించారు. ఉపముఖ్యమంత్రిగా రాజయ్యను నియమించి 7 నెలలోనే ఎందుకు తొలగించారు తొలగించారని ఎవరికి తెలవదని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన విధంగా అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటిని 100 అమలు చేస్తుందని ఆయన తెలిపారు బిజెపి పాలిస్తున్న రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ బిసి కులగల ఎందుకు చేయలేదో చెప్పాలన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలే కాకుండా ప్రజల పక్షాన ఉంటూ ప్రజలకు అన్ని సౌకర్యాలు చేస్తుందన్నారు ఈరోజు నుంచి రైతుబంధు ఒక ఎకరం



నుండి ప్రారంభమైందని ఆయన చెప్పారు ఎన్నికలను ఇచ్చిన హామీలను 200 యూనిట్లకు ఉచిత విద్యుత్ 500 కు గ్యాస్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని ఆయన తెలిపారు కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన ఉంటూ పేదలకు అన్ని విధాలుగా సహాయం చేస్తుందని ఆయన అన్నారు రాష్ట్రంలో బీసీ కులగల చేసినందుకు జాతీయ అధ్యక్షులు ఖర్గే మరియు రాహుల్ గాంధీ సోనియా గాంధీ గారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకర్ జనార్ధన్ కడియం పరమేశ్వర్ బుచ్చిబాబు మున్సిపాలిటీ అధ్యక్షుడు పేరాల వీరేష్ ప్రెస్ నియోజకవర్గానికి ఇంచార్జి కందుకూరి లక్ష్మయ్య జమిలాల్ పిఎసిఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు గట్టు లక్ష్మీనారాయణ నాతి వీరమల్లు యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ పత్తేపురం సుధాకర్ నాయిని కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రాజపేట మండలంలో సాగునీటి కోసం సాగుతున్న ఉద్యమం

*రాజపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త*

సాగునీటి కోసం రాజపేట మండలం రైతు జేఏసీ వినూత్న రీతిలో నిరసన ఉద్యమాలు కొనసాగిస్తూనే ఉన్నారు. శుక్రవారం అందులో భాగంగా ముఖ్యమంత్రి పలువురు మంత్రులకు పోస్ట్ కార్డుల ద్వారా తమ ఆవేదనను వ్యక్తం చేసి పోస్ట్ కార్డు ఉద్యమం కొనసాగించారు. జెఏసి ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టిన రాజపేట మండల రైతు జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే ఐలయ్య కి, జిల్లా మంత్రి వెంకట రెడ్డి కి, వ్యవసాయ శాఖ మంత్రి కి, ఇరిగేషన్ మంత్రి కి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు పోస్ట్ కార్డులు పంపారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల రైతు జేఏసీ కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్, రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుసట్టు తిరుమలేష్, రాజపేట మండలం రైతు జేఏసీ గౌరవ అధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకర్ల ఉపేందర్, చిగుళ్ల బీరయ్య, నాగపురి పుల్లయ్య, చింతల దాస్, గంధ మల్ల సురేష్, కోయ రాజనర్సు, నీలం రాజయ్య, వద్ది బిక్షపతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాగునీరు జలాలు అందించాలంటూ, కాల్వల ద్వారా గొలుసు కట్టు చెరువులను నింపాలని నినాదాలు చేశారు. ప్రభుత్వం, ప్రభుత్వ విప్ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు సాగునీటి ఉద్యమం ఆగదని రాజపేట మండల రైతు జేఏసీ కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ లు స్పష్టం చేశారు.



## సూర్యాపేట వార్త

## తెలంగాణను అప్పుల కుప్ప చేసిన బి ఆర్ఎస్

### ఇచ్చిన హామీలు అమలు చేసిన కాంగ్రెస్

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*



లక్షల కోట్ల రూపాయలు అప్పు తెచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు, బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని, అయితే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ముందుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి చెప్పారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని కోలుకోలేని విధంగా నాశనం చేశారని ఆరోపించారు. కెసిఆర్ అసమర్ధ పాలన వలన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం గత సంవత్సరం కాలంలో అనేక హామిలను అమలు చేసిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అమలు చేసి ప్రజా రంజకంగా ప్రజా పాలన నడుస్తుందన్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో 55 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చారని వివరించారు. కులగణను, ఆర్ధిక సామాజిక సర్వేను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సమర్థవంతంగా నిర్వహించిందని కొనియాడారు. బిసిల జనాభాను, వారి ఆర్ధిక స్థితిగతులను సర్వే చేయడం ద్వారా వారికి రాజ్యాంగ ఫలాలు అందడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని ముందడుగు వేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిసిల కులగణన, ఆర్ధిక సర్వేను చేపట్టి, సంక్షేమ ఫలాలు, అభివృద్ధి అట్టడుగు వర్గాల ప్రజలకు చేరే విధంగా పనిచేస్తుందని వెల్లడించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నాలుగు పథకాలను ప్రారంభించిందని ఆయన అన్నారు. నూతనంగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా పథకాలు ప్రారంభించారని వివరించారు. ఎకరం పొలం వున్న రైతులకు రైతు భరోసా డబ్బులు వారి బ్యాంకు ఖాతాలలో జమ అయినాయని చెప్పారు. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జగదీష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కి పాలన చేతకాదని విమర్శలు చేయడాన్ని రమేష్ రెడ్డి తప్పుపట్టారు. బీ ఆర్ఎస్ వారి పాలనలో నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ ఫాం హౌస్ కే పరిమితం అయినారని ధ్వజమెత్తారు. ఏనాడు సచివాలయానికి నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ వచ్చిన దాఖలాలు లేవని అన్నారు. కెసిఆర్ ఏనాడు అధికారులతో గాని మంత్రులతో గాని సమీక్ష చేయలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ కి 135 ఏళ్ల చరిత్ర వుందని అన్నారు. దేశంలో సంస్కరణలు తీసుకుని వచ్చింది ఇందిరాగాంధీ అని, శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అని, దేశం కోసం ప్రాణాలర్పించిన చరిత్ర కాంగ్రెస్ నాయకులని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షఫీ ఉల్లా, ముదిరెడ్డి రమణారెడ్డి, వెలుగు వెంకన్న, వల్దాస్ దేవేందర్, పిల్లల రమేష్ నాయుడు, నరేడ్ల సోమయ్య, ఉపేందర్, కరుణాకర్ రెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త:



అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ శుక్రవారం మండలంలో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండల కేంద్రం దమ్మపేటలో జీడిగింజల గోడౌన్ సెంటర్‌లో న్యాయవాదులు తిర్నాటి సంజయ్ కుమార్, లక్కినేని నరేంద్రలు ఏర్పాటు చేసిన అడ్వకేట్ లీగల్ కన్సల్టెన్సీ ఆఫీస్‌ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. పట్వారిగూడెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ



అన్నపూర్ణేశ్వరి సహిత కాశీ విశ్వేశ్వర స్వామి, వేదమాత శ్రీ గాయత్రీ అమ్మవారు, విశ్వకర్మ భగవానుడు, నవగ్రహ, సుబ్రహ్మణ్య, దుర్గాదేవి, ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్న జారె ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిన్నంశెట్టి అప్పారావు నూతన గృహ ప్రవేశ వేడుకలో ఆయన పాల్గొన్నారు. మందలపల్లి గ్రామంలో తనగాల వారి తిరుపతిరావు-పద్మ దంపతుల కుమారుడు ప్రవీణ్ కుమార్-మాధవిల వివాహ వేడుకలో పాల్గొన్న జారె నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## చూడముచ్చటగా రామయ్య నిత్య కళ్యాణం

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త:

భద్రాచలం శ్రీ సీతరామ చంద్ర స్వామి వారి దేవస్థానం లోబుధవారం స్వామి వారి నిత్య కళ్యాణం చూడముచ్చట గా జరిగింది. ఆలయ అర్చకులు ముందుగా ఆలయ తలుపులు తెరిచి స్వామీవారికి సుప్రభాత సేవ, అభిషేకం నిర్వహించారు

## 10న నులిపురుగు నివారణ దినం

కల్లూరు, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త



ఈ నెల 10వ తేదీ సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో, కళాశాలలో, అంగన్‌వాడీ కేంద్రాలలో ఉన్న 1 నుంచి 19 సంవత్సరాలు వయసు కలిగిన పిల్లలకు, విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు ఉచితంగా ఇస్తున్నట్లు వైద్యులు నవ్యకాంత్ తెలిపారు. రక్తహీనత తగ్గి పోషణ మెరుగ ఎవుతుందని, మెరుగైన మానసిక అభివృద్ధి, శరీరాభివృద్ధి, చురుకుదనం, ప్రకాశవంతమైన భవిష్యత్తు అందించేందుకు ఈ మాత్రలు ఉపయోగపడుతాయని సూచించారు. సోమవారం జరిగే ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి

దమ్మపేట, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త:

ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కరించి కూలీలందరికి రూ.12వేల జీవన భృతి ఇవ్వాలని కోరుతూ అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అమర్లపూడి రాము జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ పనులు ప్రారంభమౌతున్నాయని అయితే పని ప్రదేశాలలో ఉపాధిహామీ కూలీలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పనులకు వచ్చేవారు ఎక్కువగా వ్యవసాయ కార్మికులేనని ఎండాకాలంలో వ్యవసాయ పనులు లేనందున పనులు దొరకనందున పేద ప్రజలు ఉపాధిహామీని నమ్ముకొని జీవిస్తున్నారని అన్నారు. అయితే పనిప్రదేశంలో మంచినీరు, నీడ, మెడికల్ కిట్‌లు, పనికి అవసరమైన పనిముట్లు తదితర కనీస సౌకర్యాలు కల్పించలేందున తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఉపాధిహామీ పని దినాలు 200ల రోజులు కల్పించాలని, కొలతలతో సంబంధం లేకుండా రోజుకూలి రూ.600లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.



ఉపాధి హామీ పనులకు కేటాయించిన నిధులను ఉపాధి పనులకే ఖర్చు చేయాలని వారం వారం డబ్బులు చెల్లించాలని, పాత బకాయిలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి లక్ష్మణ్, జిల్లా నాయకులు బొర్ర వెంకన్న, దాసరి సాయి, వెంకటేశ్వరావు, తెల్లం రాజులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్న మట్టా దయానంద్

కల్లూరు, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త



కల్లూరు పట్టణం కప్పలబంధం రోడ్డుకు చెందిన పున్నం కృష్ణ కుమార్తె రాధిక, రామారావు నూతన గృహ ప్రవేశ వేడుకకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరై ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యంబాబు, పెద్దబోయిన శ్రీనివాసరావు, యాసా శ్రీకాంత్, యువజన సంఘం అధ్యక్షుడు ఆళ్ళకుంట నరసింహారావు, సుబ్బారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యం ప్రజల్లో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

దమ్మపేట, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త:


అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు నిత్యం ప్రజల్లో ఉంటూ పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. శుక్రవారం మండలంలోని గుత్తవారిగూడెం గ్రామంలో మల్లాది దుర్గయ్య మనవడు వంశీ వివాహ వేడుకలో పాల్గొన్న మెచ్చా నవ దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పట్వారిగూడెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణేశ్వరి సహిత కాశీ విశ్వేశ్వర స్వామి, వేదమాత గాయత్రీ అమ్మవారు, విశ్వకర్మ భగవానుడు, నవగ్రహ సుబ్రహ్మణ్య, దుర్గాదేవి, ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు మెచ్చాను శాలువాతో సత్కరించారు. అనంతరం మెచ్చా అన్నదాన



కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు దారా యుగంధర్, అంకత ఉమామహేశ్వరరావు, మాజీ సర్పంచ్ రూప్‌సింగ్, చక్రధర్‌రావు, చంద్రశేఖర్‌రావు, రెడ్డిమళ్ళ నాగయ్య, యాట్ల నాగేంద్ర, తట్టుకోళ్ళ సత్తిబాబు, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సాక్షిగా ఆదర్శ వివాహం

పెనుబల్లి, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త



మండల పరిధిలోని టేకులపల్లిలో శుక్రవారం వరుడు బీరవల్లి ప్రశాంత్, వధువు నాగజ్యోతి దంపతుల ఆదర్శ వివాహం జరిగింది. వివాహ కర్తలు పత్తిపాటి వెంకటేశ్వరరావు, డాక్టర్ కొచ్చర్ల శ్రీనివాసరావు, మీసాల రామచంద్రరావు (అడ్వకేట్), మేకతొట్టి కాంతయ్య తదితరులు రాజ్యాంగంపై ప్రమాణం చేయించి అంబేద్కర్ ఫొటోకి పూలదండ వేయించి, మతాలకు, సాంప్రదాయాలకు అతీతంగా వధూవరులకు దండలు మార్పించి నిరాడంబరంగా స్టేజ్ మ్యారేజ్ చేయించారు. వధూవరులిద్దరు పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన వారు కావడం గమనార్హం. వివాహానికి వందల సంఖ్యలో బంధుమిత్రులు, గ్రామస్థులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

## అంగరంగ వైభవంగా ధ్వజస్తంభ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

దమ్మపేట,ఏజెన్సీ,డిసెంబర్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



:మండల పరిధిలోని పట్వారిగూడెం గ్రామంలో శ్రీ అన్నపూర్ణ సహిత కాశీ విశ్వేశ్వర స్వామి,వేద మాత, శ్రీ గాయత్రి అమ్మవారు,సృష్టికర్త విరాట్ విశ్వకర్మ భగవానుడు నవగ్రహ సుబ్రహ్మణ్య, దుర్గాదేవి, ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్ఛరణతో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.తదనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.దారా యుగంధర్, అంకత ఉమామహేశ్వరరావు, రూప్ సింగ్, చక్రధర్ రావు, చంద్రశేఖర్ రావు,రెడ్డి మళ్ళ నాగయ్య, యాట్ల వెంకమ్మ,నాగేంద్ర,తట్టుకోళ్ల సత్తి బాబు, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్య నివారణకు ప్రత్యేక ప్రణాళిక

కల్లూరు, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త

కల్లూరు ఎంపిడిఓ కార్యాలయంలో మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్ ఉమ్మడి జిల్లా చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ సమీక్ష కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని కల్లూరు, తల్లాడ, పెనుబల్లి, వేంసూరు, సత్తుపల్లి మండలాల పరిధిలోని రాబోయే వేసవిలో మంచినీటి సమస్య లేకుండా తట్టుకునేందుకు ప్రత్యేక ప్రణాళికను చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఎలాంటి నీటి సమస్య ఉన్నా అధికారుల దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కరిస్తామని ఈ సమీక్షలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ సదాశివకుమార్, ఈఈ వాణిశ్రీ, డిఇలు, ఎఈలు, ఎంపిఓ ఏనుగు సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన.

మాడుగులపల్లి, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త.




గ్రామీణాభివృద్ధి సంస్థ (డి ఆర్ డి ఏ ) ఆధ్వర్యంలో జరుగుతున్న "మిని సరస్ ఫెయిర్2025"ని, మాడ్గులపల్లి మండల ఏపీఎం బాషపాక చంద్రశేఖర్ ఆధ్వర్యంలో,సందర్శించి అక్కడ, గ్రామీణ స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారుచేసిన చేనేత,హస్తకళల మరియు ఆహారపు ఉత్పత్తులు స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రదర్శించి విక్రయిస్తున్నారు, మాడ్గులపల్లి మండలంలోని మహిళా సంఘాల సభ్యులు కూడా బ్యాంకు లింకేజీ మరియు స్త్రీ నిధి ద్వారా విరివిగా ఋణాలు పొంది ఆసక్తి ఉన్న వ్యాపారాన్ని ఏర్పాటు చేసుకుని మంచి జీవనోపాధి పొందాలని (డి ఆర్ డి ఓ) వై.శేఖర్ రెడ్డి సూచించారు,ఈ సందర్భంగా, మండలంలో పనిచేస్తున్న అందరూ విలేజీ ఆర్గనైజేషన్ అసిస్టెంట్(విఓఎ ) లకు ఏపీఎం ,డి ఆర్ డి ఓ చేతుల మీదుగా ఐ.డి కార్డులు పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో సీసీ లు పి .నాగయ్య,టీ .సైదులు,ఏ .స్వాగత్ రావు,స్త్రీ నిధి అసిస్టెంట్ మేనేజర్ ఏ .ఉమామహేశ్వరి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు .ఉషా,కోశాధికారి వి,సుశీల, మార్కెటింగ్ ఎస్ సి ఆర్ పి నాగల క్ష్మి,కంప్యూటర్ ఆపరేటర్ నాగమణి వి ఏ ఓ లు, వివిధ సంఘబందాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దాన్యం గోదాముల వద్ద నిరసన.

మాడుగులపల్లి, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త



.మండలంలోని, కుక్కడం సమీపంలో ఉన్న దాన్యం గోదాముల వద్ద శుక్రవారం నాడు నిరసన వ్యక్తం చేస్తున్న, మిర్యాలగూడ కు చెందిన లారీ అసోసియేషన్ అధ్యక్షులు మల్లా రెడ్డి ఆధ్వర్యంలో, గోడౌన్ గేటు ముందర,లారీ ఓనర్లు,లారీ డ్రైవర్లు,నిరసన వ్యక్తం చేసినట్లు, గోడౌన్ కు చెందిన యాజమాన్యం, దాన్యం రవానాకు సంబంధించి, అసోసియేషన్ నుండి లారీలను కాకుండ, బయటి నుండి తక్కువ కిరాయిలకు లారీలను తెప్పించి దాన్యం రవాణా జరుపుతున్నట్లు, ఇట్లయితే తమ పరిస్థితి ఏంటని, గోడౌన్ కు సంబందించిన మేనేజర్, యజమాన్యం ను ప్రశ్నించి నిరసన తెలిపినట్లు వారు తెలిపారు.

## డి టి ఎఫ్ కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

తుర్కపల్లి ఫిబ్రవరి 7 ప్రభాత వార్త

తుర్కపల్లి మండలంలో డిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షునిగా సిహెచ్ మహేష్, ప్రధాన కార్యదర్శిగా కె శ్రీశైలం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తుర్కపల్లి మండల కేంద్రంలో జరిగిన ఉపాధ్యాయ సమావేశంలో ఎన్నికల అధికారిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకోజు భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క ప్రభుత్వ ఉపాధ్యాయునిపై ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించినప్పుడే ప్రభుత్వ పాఠశాలల మీద తల్లిదండ్రులకు నమ్మకం ఏర్పడుతుందని ఆ దిశగా ఉపాధ్యాయ సంఘం పని చేయాలని అన్నారు .నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొన్నాల సత్తయ్య, బి అశోక్ ,డి ప్రవీణ్ ,ఎస్ ఎస్ పి చౌహాన్ ,కె సుధారాణి, పి నరిత, పి దశరథ పాల్గొన్నారు

## డ్రోన్ సహాయంతో ఎయిమ్స్ కు షాంపిల్ల పంపిణీ

తుర్కపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో డాక్టర్ రుచిర ఆధ్వర్యంలో డ్రోన్ ద్వారా టీబీ శాంతి లను ఎయిమ్స్ బీబీనగర్ హాస్పిటల్కు పంపించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ దయామని, ఏఎన్ఎం సంధ్యారాణి, ఆశ కార్యకర్తలు మంగ, అంబికా, బుజ్జి సుజాత, జ్యోతి, లతా, అంగన్వాడీ ఆయమ్మ మాధవి, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు

## తహసీల్దార్ కార్యాలయం లో, బీ ఎల్ ఓ లకు, అవగాహన కార్యక్రమం.

మాడుగులపల్లి, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త.

కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక, తహసీల్దార్ కార్యాలయం లో, వివిధ గ్రామాలకు చెందిన (బీ ఎల్ ఓ) లతో, సమావేశం ఏర్పాటు చేసిన తహసీల్దార్ సురేష్ కుమార్. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికల నేపథ్యంలో, గ్రామాలలో ఓటర్ల జాబితా లో, మార్పులు, చేర్పులు, తిరిగి కొత్తగా వచ్చే దరఖాస్తులపై, పూర్తి స్థాయి లో విచారణ జరిపి, అట్టి ఓటర్ చేర్పుల పై నిర్ణయం తీసుకోవాలని, దీనిపై ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాల్సిన బాధ్యత పూర్తిగా బీ ఎల్ ఓ లదే అని సూచించారు, ఈ కార్యక్రమం లో, (డి టీ) కత్తుల సైదులు, ఆర్ ఐ రేణుక, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందచేసిన ఎస్ ఐ. క్రిష్ణయ్య

మాడుగులపల్లి, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త.

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, మిషన్ పరివర్తన్ యువతేజం కార్యక్రమం లో భాగంగా, మండల కేంద్రం లో, సేవాత్ డే పాఠశాల లో నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ పోటీలలో గెలుపొందిన వారికి , బహుమతుల తో పాటు మెమెంటో లను అందచేశారు. ఇందులో భాగంగా,ఇందుగుల గ్రామానికి మొదటి బహుమతిగా, మెమెంటో తో పాటు, 5000 రూపాయల నగదు ను, మాడుగులపల్లి టీమ్ కు,ద్వితీయ బహుమతి గా, మెమెంటో తో,పాటు 2500 నగదు ను , చిరుమర్తి గ్రామానికి,తృతీయా బహుమతి 1500 రూపాయల తో పాటు మేమెంటో లను, ఎస్ ఐ క్రిష్ణయ్య, సెవెన్త్ డే పాఠశాల ప్రిన్సిపాల్ పీటర్సన్ ల చేతుల మీదుగా గెలుపొందిన క్రీడాకారులకు అందచేశారు. ఈ కార్యక్రమం లో, ఏ ఎస్ ఐ జాఫర్, పి సి సుదర్శన్, పి సి ఆసిఫా, ఎచ్ జి శంకర్, లకు, ఈ పోటీలు సజావుగా నిర్వహించిన, కన్వెనర్ పి డి ( ఫిజికల్ డైరెక్టర్ ) యుగేందర్, పాములపాడు (పి డి) రవీందర్ రెడ్డి, సైదులు లకు ప్రత్యేక కృతజ్ఞతలుతెలిపారు.ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ,మండల స్థాయిలో చక్కటి ప్రతిభ కనబర్చిన వారు జిల్లా స్థాయి లో పాల్గొనాల్సి ఉంటుందని, జిల్లా స్థాయిలో కూడా చక్కటి ప్రతిభ కనబర్చి మండలానికి మంచి పేరు తీసుకురావాలని, యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా, క్రీడల ద్వారా చక్కటి ఆరోగ్యవంతమైన శరీరం తో పాటు , స్నేహపూర్వక వాతావరణం కూడ అలవడుతుందని మాట్లాడారు.

## వి ఆర్ కాలేజ్ నూతన భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

ఆలేరు ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



ఆలేరు పట్టణం బృందావనం కాలనీలో వి ఆర్ ఇంటర్ కాలేజ్ ప్రిన్సిపల్ నాలం అయ్యప్ప నిర్మించిన నూతన భవన ప్రారంభోత్సవంలోఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పాల్గొన్నారు ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు పూలతో ఘన స్వాగతం పలికారు. నృత్యాలతో విద్యార్థులు అలరించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్, ఆలేరు మాజి మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి ప్రిన్సిపల్ లు రాజు, కమలాకర్, భాస్కర్, నాయకులు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, ముదిగొండ శ్రీకాంత్, బీద నీ భాస్కర్, సుంకరి విక్రమ్, అంగడి ఆంజనేయులు,ఆలేటి అనిల్, బుగ్గ నవీన్, పత్రె రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్య పై విమర్శలు మానుకోవాలి

....ఆలేరు ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

అపర భగీరథుడు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పై చేస్తున్న విమర్శలను మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంధ్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, అన్నారు. శుక్రవారం పట్టణం స్థానిక ఇందిరా కాంగ్రెస్ భవనంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఆలేరు నియోజకవర్గం లో చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేకనే, నెలకు రెండు నెలకు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చేస్తున్న విమర్శలు మానుకోవాలని మండిపడ్డారు.ఈ కార్యక్రమం లో ఏ ఎం సీ డైరెక్టర్ సుంచు కిష్టయ్య, మాజి ఎంపీపీ గంధ మల్ల అశోక్, సుంకరి విక్రమ్,ఎండీ సలీం, కర్రె అజయ్, మహేష్, గంధ మల్ల నవీన్, కంధ్రాజ్ శివ, జహంగీర్, బుగ్గ నవీన్, సురేష్, సారయ్య తదితరులు పాల్గొన్నారు



## ఈనెల 12న పానుగోడు లో వేణుగోపాల స్వామి కళ్యాణం

గరిడేపల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :

మండల పరిధిలోని పానుగోడు గ్రామంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఈనెల 12న నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఈ సందర్భంగా 11వ 12వ తేదీలలో దేవాలయంలో ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు కాకులపాటి కృష్ణవంశీ తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. దేవాలయంలో భక్తులకు అవసరమైన అన్ని వసతులను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

## శివాలయం కు భూమి ఇవ్వలేదు

రాజాపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవా

తన తండ్రి కడవేరుగు ఉప్పలయ్య కు చెందిన 171 సర్వే నెంబర్ లోని ఎనిమిదిన్నర గంటలకు భూమిని దేవాలయానికి ఇవ్వలేదని కొందరు టీఆర్ఎస్ వ్యక్తులు అధికారులను మీడియాను తప్పుదోవ పట్టిస్తున్నారని తమకు న్యాయం చేస్తూ వారిపై చర్యలు తీసుకోవాలంటూ శుక్రవారం కడవేరు ఉప్పలయ్య, కుమారులు సోమేష్ రాజులు తహసీల్దార్ కు మీడియాకు లిఖితపూర్వకంగా తెలియజేశారు. సింగారం గ్రామంలోని 171 సర్వే నెంబర్ లోని 8:30 గుంటల భూమి కడవేరుగు సత్తయ్య కు చెందినదని అతని కుమారుడు ఉప్పలయ్యకు వంశపారంపర్యంగా సంక్రమించగా ఉప్పలయ్య కుమారులైన సోమేష్ రాజులకు రిజిస్ట్రేషన్ చేస్తున్న క్రమంలో తప్పుడు పత్రాలు సృష్టించి దేవాలయానికి భూమి రాసిచ్చినట్లుగా టిఆర్ఎస్ నాయకులైన కర్ల కర్నాకర్, ఆకుల శ్రీశైలం, కొవ్వూరి కర్నాకర్ రెడ్డి, బోనాల వెంకటేశం, కడవేరుగు శ్రీశైలం, భీమనపల్లి యాదగిరి లు అసత్య ప్రచారాలు చేస్తూ మీడియాను కూడా తప్పుతో పట్టిస్తున్నారని తెలిపారు. తాము 75 సంవత్సరాలుగా సేద్యం చేసుకుంటూ బతుకుతున్నట్లు చెప్పారు. మాయమాటలతో బాండ్ పేపర్ పై సంతకం కడవేరుగు ఉప్పలయ్యతో పెట్టించి తమను మోసం చేస్తున్నారన్నారు. వారిపై కేసు నమోదు చేయాలని పరువు నష్టం దావా వేస్తామని తెలిపారు. ఇట్టి విషయంపై ఆర్. ఐ. ని సర్వే చెయ్యాలని కోరుతూ తహసిల్దార్ ఆదేశించారు. గ్రామంలో శివాలయములో ధూప దీప నైవేద్యంకు కడవేరుగు ఉప్పలయ్య ఆర్థిక సాయం చేసి, ఆలయం పక్కన గదిని కూడా ఏర్పాటు చేసినట్లు, ఉప్పలయ్య కుమారుడైన సోమేష్ పోచమ్మ గుడి నిర్మాణానికి 5000 రూపాయల విరాళం అందించినట్లు, దేవాలయాల అభివృద్ధి కోసం మండలంలో ఆర్థిక సాయం చేసినట్లు తెలిపారు. ఈ విషయంపై తహసిల్దార్ పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## సంత్ సేవాలాల్ ఉత్సవ కమిటీ ఎన్నిక

తుర్కపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



దుర్గా పెల్లి మండలం శ్రీ సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీని ఆలేరు నియోజకవర్గ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా భూక్య రాజారాం నాయక్, ప్రధాన కార్యదర్శిగా గుగులోతు దూప్సింగు నాయక్ ,ఉపాధ్యక్షులుగా బానోతు బిచ్చు నాయక్, గుగులోతు అనుమంతు నాయక్, కార్యదర్శిగా మాలోతు శ్రీను నాయక్ ,లకావత్ మాన్సింగ్ నాయక్ ,సహాయ కార్యదర్శిగా ధరావత్ సురేష్ నాయక్ ,బానోతు శ్రీను నాయక్, ప్రచార కార్యదర్శిగా బానోతు శివ నాయక్ ,గుగులోతు బద్దు నాయక్, సోషల్ మీడియా ప్రచారకులుగా బానోతు వినోద్ నాయక్, గుగులోతు శ్రీకాంత్ నాయక్ లను ఎన్నుకున్నారు .కార్యవర్గ సభ్యులుగా సురేందర్ నాయక్, రాములు నాయక్, మోహన్ బాబు నాయక్, రమేష్ నాయక్, గుగులోతు చందర్ నాయక్ ,భాస్కర్ నాయక్, బిక్షపతి నాయక్, దేవా నాయక్ ,లచ్చి రామ్ నాయక్, హట్టు నాయక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

# ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు సంఖ్య పెరగాలి

## -విధులకు హాజరుకాని ల్యాబ్ టెక్నీషియన్‌కు సోకస్ నోటీస్ జారీ

*భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:*

ప్రభుత్వ ఆసుపత్రికు వచ్చే పేషెంట్లకు వైద్యాధికారులు, సిబ్బంది నాణ్యమైన వైద్యం అందించి ప్రజలకు అందుబాటులో ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శుక్రవారం రోజు భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి టిఎస్ విలియమ్స్ ల్యాబ్ టెక్నీషియన్స్ (గ్రేడ్2) విధులకు హాజరు కాకపోవడం పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ల్యాబ్ టెక్నిషన్స్ కు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఎంతమంది సిబ్బంది ఉన్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య అధికారులు సమయపాలన పాటించాలని, లేనిచో చర్యలు తప్పవని హెచ్చరించారు. మందుల కొరత లేకుండా చూడాలన్నారు. అత్యవసర విభాగం సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసర ప్రాంతాలను శుభ్రంగా



ఉండాలని ఆదేశించారు. ఓ .పి రిజిస్టర్ ను తనిఖీ చేస్తూ జనవరి నెలలో 23 , ఈడీలు ఉండగా 07 డెలివరీలు మాత్రమే చేశారని, ఫిబ్రవరి లో 32 ఈ డి డి లు ఉండగా వాటిలో 01 డెలివరీ మాత్రమే చేశారని, వాటి సంఖ్య పెంచాలన్నారు. కలెక్టర్ స్వయంగా ఓ.పి రిజిస్టర్ లో గల నమోదు అయిన పేషంట్ కు ఫోన్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం మంచిగా అందిస్తున్నారు , సేవలు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పాతగుట్టలో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

## -స్వస్తివాచనంతో శాస్త్రోక్తంగా ప్రారంభం

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లాలోని పాతగుట్టలో గల శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ తరుణంలో దేవస్థాన అర్చకబృందం ఉదయం





శ్రీస్వామి వారి నిత్యారాధనల అనంతరం ఉదయం 10 గంటలకు స్వస్తివాచనం, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, రక్షాబంధన కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, అర్చకబృందం, పారాయనీకులు పాంచరా తగమా నుసారంగా నిర్వహించారు. అదేవిధంగా సాయంకాలం నిత్యారాధనల అనంతరం 5 గంటలకు అంకురారోపణ, మృత్సంగ్రహణ వేడుకలను అత్యవంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ అనువంశిక ధర్మకర్త బీ.నరసింహామూర్తి, కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థాన కార్యని ర్వహణాధికారి ఏ.భాస్కరరావు మాట్లాడుతూ .. ఈ నెల 10వ తేదీన శ్రీస్వామి వారి తిరుకళ్యాణం నందు భక్తులందరూ పాల్గొనేందుకు వీలుగా కళ్యాణ టిక్కెట్టు రూ.600లుగా నిర్ణయించినట్లు తెలియజేశారు. 11వ తేదీన మంగళవారం రాత్రి 8 గంటలకు శ్రీస్వామి వారి దివ్యవిమాన రథమును ఆలయం ముందు భాగం నుంఇ శ్రీస్వామి వారి కళ్యాణ మండపం వరకు ఊరేగింపబడునని తెలియజేశారు. 13వ తేదీన గురువారం శ్రీస్వామి వారికి అష్టోత్తర శతఘటాభిషేకంతో ఉత్సవ సమాప్తి పూర్తి అవుతుందని తెలియజేశారు. కావున భక్తులు శ్రీస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో కుటుంబసమేతంగా పాల్గొని స్వామివారి కృపకు పాత్రులవ్వాలని కోరారు.

# మాదిగలకు II శాతం రిజర్వేషన్ కల్పించాలి

## ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవర ప్రసాద్.

*మిర్యాలగూడ. ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:*

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(లీళిశిళీ) వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మూడు దశాబ్దాల సుదీర్ఘ పోరాట ఫలితంగా చేపట్టిన ఎస్సీ వర్గీకరణలో జనాభా ప్రాతిపదికన మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలంలో జరిగిన ఒక ప్రైవేటు కార్యక్రమం లో పాల్గొన్న ఆయన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన ఎస్సీ వర్గీకరణ ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకమని, వర్గీకరణ చేసే విషయంలో కొన్ని లోటు పా ట్లు జరిగాయని వాటిని సవరించేందుకు ప్రభుత్వం ప్రయత్నించాలన్నారు. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణతో పాటు బీసీ కులగణ న ను చేపట్టడం రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాహసోపేత నిర్ణయమన్నారు. వర్గీకరణను జనాభా ప్రాతిపదికన కాకుండా మూడు గ్రేడ్ లుగా చేయడంతో అట్టడుగు ఉప కులాలు ఏ గ్రేడ్ లో ఉండాల్సింది పోయి సి, డి గ్రేడ్ లో వేశారని సి.డి గ్రేడ్ లో ఉండవలసిన ఉప కులాలు ఏ గ్రేడ్ లోకి వచ్చాయని, వీటిని పున: పరిశీలించి సవరించాలన్నారు. వర్గీకరణ సమయంలో ఏకసభ్య కమిషన్ ఎస్సీ ఉప కులాల అభివృద్ధి, అభ్యున్నతి, వెనుకబాటుతనాన్ని



పరిగణలోకి తీసుకొని గ్రేడ్లుగా విభజించిందని, దాని ప్రకారంగానే 15 లక్షలు మంది జనాభా గల మాలలకు 5 , 32 లక్షల మంది ఉన్న మాదిగలకు 9 కేటాయించిందన్నారు. భవిష్యత్తులో పెంచే రిజర్వేషన్లు మాదిగలకు వర్తించే విధంగా చూడాలన్నారు. వర్గీకరణ కోసం అవిశ్రాంతం పోరాడిన మందకృష్ణ మాదిగకు వచ్చే ఏడాది పద్మ వి భూషణ్ అవార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో మాదిరిగా ఆంధ్రాలో కూడా ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒప్పుకుంటే ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో రేవంత్ రెడ్డి తో పాటు మందకృష్ణ మాదిగ ను సన్మానిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కేంద్ర కోర్ కమిటీ సభ్యులు దైద సత్యం మాదిగ, మాజీ జెడ్పిటిసి రాపోలు నర్సయ్య, ఎడ్ల రమేష్, దైద శ్రీనివాస్. బొంగరాల కిరణ్. శంకర్ తదితరులున్నారు.

# ప్రారంభమైన కంఠమామహేశ్వర స్వామి పండుగ

## జల బిందెలతో స్వామివారలకు జలాభిషేకాలు

*..నూతనకల్.. ఫిబ్రవరి 7 ప్రభాతవార్త.*



.గౌడ కులస్తుల ఆరాధ్య దైవం, ఇలవేల్పు అయిన శ్రీ శ్రీ శ్రీ సురమాంబ కంఠమామహేశ్వర స్వామి వారల పంచమ కళ్యాణ మహోత్సవం మండల కేంద్రంలో ,7,8.9 తేదీలలో ఘనంగా నిర్వహించనుండగా శుక్రవారం జలబిందెల కార్యక్రమంతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా గౌడ కులస్తులందరూ జల బిందెలతో సామూహికంగా బాజా భజంత్రీలు, కోలాటాల నడుమ ఉయ్యాలలు ఊగుతూ, నాట్యాలు చేస్తూ, ఊరేగింపుగా బయలుదేరి వెళ్లి వనంలో గల స్వామివారలకు జలాభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఈ సుందర దృశ్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. నేడు రాత్రి బోనాల చెల్లింపు కార్యక్రమం, స్వామివారల కళ్యాణ మహోత్సవం నిర్వహించబడుతుందని, అనంతరం ఆదివారం ఉదయం ఎల్లమ్మ, మైసమ్మ, పోతరాజుల దేవతలకు యాట పోతుల బలిహరణ కార్యక్రమం నిర్వహించబడుతుందని గౌడ సంఘం నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు బూడిద మల్లయ్య గౌడ్, ఉపాధ్యక్షులు మద్దెల సురేందర్ గౌడ్, సంఘ సభ్యులు బండపల్లి శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు బండపల్లి యాదగిరి, బండపల్లి సాగర్, మొగుళ్ళ శ్రీరాములు, బండపల్లి లింగయ్య, భిక్షం, పూజల సైదులు, సమ్మెటి వెంకటేష్, చందు, దశరథ, భూపతి వెంకన్న , మహేష్, జలంధర్, రవి, లింగయ్య, లక్ష్మయ్య, సాయిలు, వెంకన్న, శేఖర్ , మధుసూదన్, ఉపేందర్, గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి సాధన కోసం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి

*చౌటుప్పల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త*



సాగునీటి సాధన కోసం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని శ్రీశ్రీశ్రీ ఆంథోల్ మైసమ్మ జల సాధన సమితి ప్రతినిధులు కంచరకుంట్ల వెంకట్‌రెడ్డి, బూడిద జగన్‌మోహన్‌రెడ్డిలు అన్నారు. పీపల్‌పహాడ్‌లో శ్రీశ్రీ ఆంథోల్ మైసమ్మ జల సాధన సమితి శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలాంటి సాగునీటి వనరులు లేని ఈ ప్రాంతానికి సాగునీటి వనరులను తెప్పించుకోవాలని, ఇందుకోసం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. సాగునీటి వనరులు లేక ఈ ప్రాంతంలో సాగు చేసిన పొలాలు పూర్తిగా ఎండిపోతున్నాయన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా గీత కార్మికులు, పెంపకం దారులు సైతం తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిటిసి వరకాంతం పెంటారెడ్డి, మాజీ సర్పంచు చీరిక రాణి రంగారెడ్డి, గోపి సుదాకర్, మెట్టు సుదర్శన్‌రెడ్డి, బద్దం అంజిరెడ్డి, బొమ్మిడి నర్సిరెడ్డి, మునుకుంట్ల వెంకటేశం, ఎర్ర గాలయ్య, నూనె సహదేవ్, రోషనగారి మల్లేశం, ఎర్ర బుచ్చయ్య, తోటకూర మల్లేశం తదితరులున్నారు.